
తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | శనివారం 06-04-2024 | పేజీల్-12

## ఏనుగుల సంచారంతో ఆందోళన

### ఇద్దరి మృతితో ప్రజల్లో భయాలు
### ఏనుగు కోసం రంగంలోకి ప్రత్యేక దళం

కుమురంభీం ఆసిఫాబాద్,ఏప్రిల్5: జిల్లాలో ఏనుగుల సంచారం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే గత రెండు రోజుల్లో ఏనుగుల దాడిలో ఇద్దరు మృతి చెందగా.. శుక్రవారం మరో ఏనుగు సంచారంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మురళిగూడ ములసమ్మగుట్ట ఏరియాలో సంచరిస్తుండగా.. స్థానికులు ఆ దృశ్యాలు చిత్రీకరించారు. దీంతో మురళిగూడ, పాపన్నపేట్, తలాయి, కమ్మర్గాం, నందిగాం, గంగానది ఒడ్డున ఉన్న మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు. అటవీ ప్రాంతంలో 60 మంది ప్రత్యేక బృందంతో గజ రాజం ఆచూకీ కోసం గాలిస్తున్నారు. గజరాజుల మిగతా 2లో..



## షాడో సిఎంగా కెటిఆర్ అధికార దుర్వినియోగం



### తప్పుచేయకుంటే భుజాలు ఎందుకు తడుముకుంటున్నారు
### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్,ఏప్రిల్5: కెటిఆర్ తప్పు చేయకపోతే గుమ్మడికాయ దొంగలాగ ఎందుకు భుజాలు తడుముకుంటున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ షాడో సిఎంగా పని చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ రాజకీయాలకు వాడుకున్నారని ఆయన మండిపడ్డారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన మిగతా 2లో..

## కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే నట్టేట ముంచారు

### అన్న వస్త్రాలకోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయాయి
### ఇక మరోమారు ఓటేసే ధైర్యం ప్రజలు చేయరు
### బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి

**పార్టీనేతల సమావేశంలో హరీష్‌రావు**

**కాంగ్రెస్ మోసాలు అనుభవంలోకి వచ్చాయి**

**రాహుల్‌కు హరీష్‌రావు బహిరంగ లేఖ**

మెదక్,ఏప్రిల్5: తెలంగాణ ప్రజల పరిస్థితి అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి అభ్యర్థికి మద్దతుగా మెదక్ నియోజకవర్గం పాపన్నపేటలో బీఆర్ఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ హామీలు నమ్మి అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేశారన్నారు. ఒకసారి మోసపోయారు.. మళ్లీమళ్లీ మోసపోతారా మిగతా 2లో..




## తనిఖీల్లో ఆబిడ్స్‌లో 40లక్షలు పట్టివేత

హైదరాబాద్,ఏప్రిల్5: పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం నగరంలోని అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆర్టీసీ బస్సులు, కార్లు, జీపులు, ఆటోలు ఇతర వాహనాలను తనిఖీలు చేశారు. ముత్యాలు, రాజేష్ అనే ఇద్దరు వ్యక్తులు సరైన పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.40 లక్షలను సీజ్చేశారు. ఇద్దరని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి వ్యక్తి రూ.50వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామని పోలీసలు తెలిపారు.

## దేశాన్ని అదోగతి పాలుచేసిన మోడీ జోడీ

### రైతులను మోసం చేసి పొలంబాట పట్టిన కెసిఆర్
### నకిరేకల్ ఎమ్మెల్యే విమర్శలు

నల్లగొండ,ఏప్రిల్5: ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా జోడి కలిసి దేశాన్ని అధోగతి పాలు చేశారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయకుండా వికాస్ భారత్ అంటూ అబద్దాలాడుతూ మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రధాని మిగతా 2లో..

## షాడో సిఎంగా కెటిఆర్ అధికార

# దుర్వినియోగం

మొదటిపేజీ తరువాయి..

బిఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చిన్న సమస్య అని ఎందుకు అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా రంగం వారి ఫోన్లు, సొంత పార్టీ ఎమ్మెల్యేల ఫోన్లు, ప్రత్యర్థుల ఫోన్‌లు ట్యాప్ చేశారని ఆయన మండిపడ్డారు. భద్రతకు ఉపయోగించాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను బిఆర్ఎస్ వాళ్లు రాజకీయ లబ్ది కోసం వాడుకొని ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారని, తప్పు చేసిన వారు కటకటాల్లోకి వెళ్తారని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ నిజమని, విచారణలో అన్నీ తెలుతాయన్నారు. కెటిఆర్ తొందర పడుతున్నారన్నారు. ఐపిఎల్ టికెట్లు బ్లాక్‌లో అమ్ముతున్నారని, ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు. తుక్కుగూడ సభకు యువత, నిరుద్యోగులు, యువత తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను తెలంగాణలో క్షేత్ర స్థాయికి ఎన్ఎస్‌యూఐ తీసుకువెళ్తుందన్నారు. ఈనె 8వ తేదీ నుంచి నియోజక వర్గ స్థాయి సభలు ప్రారంభమవుతాయన్నారు. ప్రతిరోజు రెండు నియోజక వర్గాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలు, ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక ఏం చేయబోతుందన్నది వివరిస్తామన్నారు.





## కాంగ్రెస్‌ను నమ్మి ఓటేస్తే

# నట్టేట ముంచారు

మొదటిపేజీ తరువాయి..

అని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని ఎంపీగా గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ వాళ్లు నట్టేట ముంచారన్నారు. డిసెంబర్ 9న రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు.. ఇప్పటికీ దిక్కలేదని, అప్పు కట్టాలని రైతులకు బ్యాంకులు నోటీసులు ఇస్తున్నాయని గుర్తు చేశారు. రూ.2లక్షలు రుణమాఫీ కానివాళ్లు బీఆర్ఎస్‌కు ఓటెయ్యాలని కోరారు. ధాన్యం క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని ఇవ్వలేదని, పక్కపార్టీ వాళ్ల ఇండ్ల చుట్టు రేవంత్‌రెడ్డి తిరుగుతున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి రైతులను గాలికి వదిలేసిండని.. వందరోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పి కాంగ్రెస్ మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చురుకు పెడితేనే కాంగ్రెస్ దారికొస్తుందన్నారు. మేం రైతుబంధు ఇస్తామంటే ఎన్నికల కమిషన్‌కు కంప్లయింట్ చేసి ఆపిందని.. రైతుబంధు దుక్కికో.. నాటుకో ఉపయోగపడే డబ్బులు పంట కోతకొచ్చినా రైతుబంధు రాలేదన్నారు. రైతుబంధు కోసం మేం ఉంచిన డబ్బులు కాంగ్రెస్ కాంట్రాక్టర్లకు ఇచ్చిందని.. కాంగ్రెస్ పాలనలో కరెంటు మోటర్లు కాలిపోతున్నాయని తెలిపారు. రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. మోసం చేసిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడంటే అప్పుడు నీళ్లిచ్చామని.. రెండు పంటలు పండించుకునేలా కేసీఆర్ నీళ్లిచ్చారన్నారు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో 200 మంది రైతుల ఆత్మహత్య చేసుకున్నారన్నారు. కాంగ్రెస్ పాలనలో నీళ్లు తగ్గి కన్నీళ్లు పెరిగినయన్నారు. రూ.4వేలు పెన్షన్ ఇచ్చే వరకు రేవంత్‌కు అవ్వాతాతల కాళ్లు వత్తాలన్నారు. జనవరి నెల పెన్షన్ రేవంత్ సర్కారు ఎగ్గొట్టిందని.. అన్న వస్త్రాల కోసం పోతే.. ఉన్న వస్త్రాలు పోయినట్లయ్యిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని.. కాంగ్రెస్‌కు ఓటేస్తే వాళ్ల అబద్దాలను ఆమోదించినట్లేనన్నారు. ఆడబిడ్డల ఖాతాల్లో ప్రతినెలా రూ.2500 వేస్తామని రేవంత్ మోసం చేశారని.. కాంగ్రెస్‌ను ఓడిస్తేనే హామీలు అమలు చేస్తారని చెప్పారు. కల్యాణలక్ష్మి లక్షకు తోడు తులం బంగారం ఇస్తానని, నిరుద్యోగ యువతకు నెలకు రూ.4వేలు ఇస్తామని రేవంత్ మోసం చేశారన్నారు. నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పలేదని అసెంబ్లీలో మంత్రి భట్టి అబద్దాలాడరన్నారు. కేసీఆర్ ఇచ్చిన 30వేల ఉద్యోగాలకు రేవంత్ నియామకపత్రాలు ఇచ్చారన్నారు. చదువుకునే అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీ ఇస్తామని మోసం చేశారని.. ఇన్ని మోసాలు చూసినంక కాంగ్రెస్‌కు ఎవరైనా ఓటేస్తారా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చే వరకు వెంటాడుతామన్నారు. దుబ్బాక ప్రజలను బీజేపీ రఘునందన్‌రావు మోసం చేశారన్నారు. రఘునందన్‌రావుని దుబ్బాక ప్రజలు బండకేసి కొట్టారన్నారు. పదేళ్లలో సామాన్యులకు బీజేపీ చేసిందేమీ లేదన్నారు. బీజేపీ పాలనలో పెట్రోల్, డీజిల్, అన్నిరకాల వస్తువుల ధరలు పెరిగాయని.. రాముడి పేరుతో బీజేపీ రాజకీయం చేస్తోందని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. మేనిఫెస్టోల పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని, తర్వాత వాటిని విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి శుక్రవారం ఒక బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ మోసాలు ఇప్పటికే అనేకసార్లు అనుభవపూర్వకంగా రుజువైనందున, మళ్లీ మేనిఫెస్టోల పేరుతో ప్రజలను మోసం చేయవద్దని సూచిస్తున్నామని లేఖలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని, వారికే ఎంపీ టికెట్ కూడా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మారిన వెంటనే పదవి పోయేలా చట్టం తీసుకొస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడం హాస్యాస్పదమని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి అరచేతిలో స్వర్గం చూపిస్తూ హామీలివ్వడం తర్వాత చేతులు ఎత్తేయడం మీకు అలవాటేనని లేఖలో హరీశ్‌రావు చురకంటించారు. 'కాంగ్రెస్ మోసం చరిత్రలో ఎన్నోసార్లు రుజువయింది. మీ నాయకత్వంలోనే 2004, 2009 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు ఏమయ్యాయి. రెండు సందర్భాల్లోనూ అటు కేంద్రంలో ఇటు ఆంధ్రప్రదేశ్‌లో మీరే అధికారంలోకి వచ్చారు. ఇచ్చిన అన్ని హామీలన్నింటిని విస్మరించారు. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడానికి మళ్లీ మీరు తెలంగాణలో పర్యటిస్తున్నారు. అసలు మీ మేనిఫెస్టోలకు ఏమైనా విలువ ఉన్నదా ? ఒక్కదానినైనా అమలు చేశారా ? అలాంటి వారికి మేనిఫెస్టోలు ఎందుకు? ఈసారి మీ మేనిఫెస్టోలో చెప్పిన మాటలకు చేతలకు ఏమాత్రం పొంతనలేదని విషయం ఇప్పటికే రుజువైంది. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మీరు చెప్పలేదు. హామీలు ప్రకటించడమే తప్ప వాటిని అమలు చేసే విషయంలో ఏమాత్రం శ్రద్ధ లేని మీకు, మళ్ళీ కొత్త హామీలను ఇచ్చే నైతిక హక్కు లేదు. తెలంగాణ ప్రజలను మళ్లీమళ్లీ మోసం చేయాలనుకునే మీ ఎత్తుగడలు ఇక ముందు సాగబోవు అనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నా' అని లేఖలో హరీశ్‌రావు తెలిపారు.

## దేశాన్ని అదోగతి పాలుచేసిన మోడీ జోడీ

మొదటిపేజీ తరువాయి..


మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శలు గుప్పించారు . నల్లగొండ జిల్లా నకిరేకల్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ కేసీఆర్ ఓట్ల కోసమే కరువు పర్యటనలు చేస్తూ దొంగ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతో కరువు రాలేదని ప్రజలకు కూడా తెలుసన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి.. కేసీఆర్ ఖాళీ గల్లా పెట్టెను మిగిల్చారని వేముల అన్నారు. బిడ్డను ఈడి వెంటాడుతుంది కొడుకును తండ్రిని ఫోన్ టాపింగ్ వేటాడుతుందని చెప్పారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఎంపిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని వేముల వీరేశం కోరారు.

## ఏనుగుల సంచారంతో

# ఆందోళన

మొదటిపేజీ తరువాయి..

ఆకలి తీర్చేందుకు అరటి పండ్లు, పుచ్చకాయలు అందుబాటులో ఉంచారు. ఏనుగును ప్రాణహిత నది మీదుగా మహారాష్ట్ర వైపు మళ్లించేందుకు చర్యలు చేపట్టారు. కాగా, జిల్లాలో ఏనుగులు స్థానికులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ప్రజలు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన ఏనుగులు పంటలు నాశనం చేస్తూ.. కనిపించిన వారిపై దాడి చేస్తున్నాయి. బుధవారం సాయంత్రం పొలానికి వెళ్లిన అల్లూరి శంకర్ అనే రైతును ఏనుగులు తొక్కి చంపేశాయి. అలాగే, పెంచికల్‌పేట్ మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కారు పోచయ్య(50)అనే రైతు గురువారం ఉదయం పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. కరెంటు మోటార్ వేస్తున్న క్రమంలో అతనిపై ఏనుగులు దాడి చేశాయి. దీంతో పోచయ్య స్పాట్‌లోనే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేయగా.. అటవీ అధికారులు వివరాలు సేకరించారు. ఏనుగుల గుంపును అటవీ ప్రాంతంలోకి పంపేందుకు చర్యలు చేపట్టారు.



# గుర్తుతెలియని శవం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)ఏప్రిల్ 05:** జోగులాంబ గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం,జులకల్ గ్రామ శివారులో ఉత్తరఫుడ్స్ సమీపంలో ఉన్న రాఘవరెడ్డి పొలంలో గుర్తుతెలియని మగ శవం కలదు,అతని వయస్సు సుమారు( 38 సం") ఉండవచ్చు,చనిపోయిన వ్యక్తి శరీరంపై నీలం రంగు డ్రాయర్, తెలుపు,పింకు రంగు కలిగిన పంచ కలిగి ఉన్నాడు.కుడి చేతికి రెండు వం-ˇంసల నల్లదారం కలిగి ఉన్నాడు. అతని ఒంటిపై గాయాలు ఏమీ లేవు.మతిస్థిమితం లేని వ్యక్తిగా కనిపిస్తున్నాడు. ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే శాంతినగర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరు.%ఎవశ్రీశ్రీ అశీ 8712670290.

# భక్తిశ్రద్ధలతో గోపూజ వాసవి మాత పారాయణం



**కల్వకుర్తి ఆగస్టు 5( ప్రజా జ్యోతి) :** పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో పవిత్రమైన శుక్రవారం రోజు లోక కళ్యాణార్థం ప్రపంచ శాంతి కోసం ప్రవచనకర్త జూలూరి స్వరూప రాణి నేతృత్వంలో గోపూజ వాసవి మాత పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో గోపూజ నిర్వహించారు గోవులకు పూజ చేశారు ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ గోవులకు పూజ చేయడం ఎంతో మేలు చేస్తుంది అన్నారు అనంతరం వాసవి పారాయణం నిర్వహించారు రాష్ట్రంలోని 102 వాసవి మాత దేవాలయాలలో వాసవి మాత పారాయణం చేసేందుకు నిర్ణయం తీసుకున్నామని కల్వకుర్తిలో 93వ ఆలయం అని స్వరూప రాణి చెప్పారు పారాయణం అనంతరం మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించి వాసవి మాతకు ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, జూలూరు ప్రకాష్ , నరసింహులు గుప్తా, సంపత్ కుమార్ మహిళలు భక్తులు పాల్గొన్నారు.

# బాబుజగ్జీ వన్ రాం సేవలు చిరస్మరణీయం

## – కార్పొరేటర్ మేకల సునిత రాముయాదవ్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి):** స్వాతంత్ర్య సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీ వన్ రాం చేసిన సేవలు చిరస్మరణీయమని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునిత రాము యాదవ్ అన్నారు. శుక్రవారం ఆమె, బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూనగర్ లోని బాబు జగ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల లు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భం గా కార్పొరేటర్ మాట్లాడు తూ..బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. నేటి యువ త ఆ మహనీయుల అడుగు జాడల్లో నడ వా లని కోరారు.ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయ కులు బైరు అనిల్, సిద్ధి రాములు, రామచర్ల నర్సింగ్, బిక్షపతి,మర్రి శ్రీనివాస్, బాచి, మల్లేష్ యాదవ్,కిట్టు,మల్లేష్, నందు, లావణ్య, లక్ష్మి, శంకర్, శీను, భాను తది తరులు పాల్గొన్నారు

# చందాబాగ్‌లో ఘనంగా.. బాబు జగ్జీవన్ రాం జయంతి

**మౌలాలి, ఏప్రిల్ 5, (ప్రజా జ్యోతి):** ఉపప్రధాని, స్వాతంత్ర్య సమరయోధు డు దళిత జనోద్ధారకుడు బాబు జగ్జీవన్ రాం 116 వ జయంతిని శుక్రవారం మౌలాలిలో ఘనంగా నిర్వహించారు.చందాబాగ్ కాలనీ అధ్యక్షుడు మద్దూరి దుర్గేష్ ఆధ్వ ర్యంలో కాలనీ చౌరస్తా వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో బాబు జగ్జీ వన్ రాం చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా దుర్గేష్ మాట్లాడుతూ..అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు పర్చడంలో నిరం తరం కృషి చేసిన గొప్ప యోధుడు బాబు జగ్జీవన్ రావ్ అని కొనియాడారు. దళితుల ఆత్మగౌరవం, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి జగ్జీవన్ రాం అన్నారు. నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్ళాలన్నారు. ఈ కార్య క్రమంలో నాయకులు ఎం. సత్యనారాయణ, జె.స్వా మి,బి.స్వామి,వి.సురేష్ కుమార్, ఏ.నర్సింహ, ఎండీ సలీం, ఎండీ ఫరీద్, ఎండీ అలీం కాలనీ వాసులు పాల్గొన్నారు.



# డీకే అరుణమ్మ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

## – బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి కొండయ్య



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):** రాబోయే ఎన్నికల్లో పాలమూరు గడ్డపై మన అభ్యర్థి డీకే అరుణమ్మ విజయకేతనం ఎగరవేసే దిశగా ప్రతి కార్యకర్త కంకణ బద్ధుడై పనిచేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ కేంద్రంలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య నివాసంలో బిజెపి టౌన్ అధ్యక్షుడు బాయికాటి రాజశేఖర్ రెడ్డి అధ్యక్షతన బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య మాట్లాడుతూ గత పార్లమెంటు ఎలక్షన్లో డీకే.అరుణమ్మ ప్రచార కార్యక్రమం అలస్యమైనందున 40 వేల సమీప ఓట్లు తక్కువ వచ్చి సెకండ్ స్థానానికి వెళ్లడం జరిగింది కానీ ప్రస్తుతం దేశంలో రాష్ట్రంలో మోది హవా నడుస్తున్న సందర్భంగా ఈసారి పక్కా అన్ని విధాలుగా ముందుగానే ప్రచార కార్యక్రమం మొదలుపెట్టాం కాబట్టి పాలమూరు గడ్డ పైన డికే.అరుణమ్మ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని అలాగే ప్రతి కార్యకర్త పార్టీ కోసం ఎన్నికల సమయంలో కేవలం రెండు గంటల సమయం మాత్రమే కేటాయించి బూత్ ల వారిగా ఒక్క ఇంటిని కూడా వదలకుండా నరేంద్ర మోది దేశానికి చేసినటువంటి పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను గడప గడపకు చేరువయ్యేలా చూడాలని దేశ ప్రజల సంక్షేమం కోసం దేశ అభివృద్ధి కోసం 370 ఆర్టికల్ వంటి కఠినమైన చట్టాలను తొలగించి దేశ అభివృద్ధిలో మోది పాత్ర ప్రజలకు వర్ణించాలని ఈసారి దేశంలో ఎన్డీఏ కూటమి 400 పైచిలుకు స్థానాలను గెలవడం ఖాయమని దేశంలో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోది ప్రభుత్వం ఏర్పాటు దిశగా ప్రతి ఒక్క కార్యకర్త శ్రమ వంచి ప్రతి బూతుకు 370 ఓట్లు బీజేపీకి పడేలా పని చేయాలని దిశ నిర్దేశం చేయడం జరిగింది. అదేవిధంగా ఈనెల తేదీ 7-4-2024 ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు వట్టం రవి ఫంక్షన్ హాల్ లో మక్తల్ బిజెపి అర్బన్ మరియు రూరల్ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశము ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు,మహబూబ్ నగర్ పార్లమెంటు బిజెపి అభ్యర్థి డి.కె అరుణమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు. కావున భారతీయ జనతా పార్టీ జిల్లా మండల నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కల్లూరి నాగప్ప, బాల్చెడ్ మల్లికార్జున్,రేణుక నరసింహ పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్, శివరాములు, విద్యాసాగర్ బీజేవైఎం అధ్యక్షులు నరసింహ, గార్లపల్లి రాజు గౌడ్, కృష్ణమూర్తి, రాజు, శేఖర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రాం

## – ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** అంటరానితనం నిర్మూలన, సమ సమాజ స్థాపన కోసం పాటుబడిన గొప్ప సంఘసంస్కర్త బాపు జగ్జీవన్ రాం అని వనపర్తి ఎమ్మెల్యే.తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.బాపు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా శుక్రవారం పెద్దమందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఆయన జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 40 ఏళ్ల పాటు పార్లమెంటులో వివిధ మంత్రి పదవులు నిర్వహించి.. ఉప ప్రధానిగా వ్యవహరించిన వ్యక్తి బాబు జగ్జీవన్ రాం అని ఆయన పేర్కొన్నారు.సమాజ శ్రేయస్సు కోసం పాటుబడిన మహానుభావులను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరం సమాజ సమానత్వం కోసం పాటుపడాలని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

# అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్

## – జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి) :** స్వాతంత్ర్య ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించడంతో పాటు,అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐడీఓసీ ఆవరణలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల సందర్భంగా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం నగేష్ తో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని చెప్పారు.కార్యక్రమంలో ఎస్పీడీడబ్ల్యూవో నుషిత, ఏవో భాను ప్రకాష్, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, జిల్లా అధికారులు, మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, కోళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



మల్కాజిగిరి, ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి): స్వాతంత్ర సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని బాబు జాగ్జీవన్ రాం జయంతిని శుక్రవారం ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బీజేఆర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ హజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ... బాబు జాగ్జీవన్ రాం దళితుల అభ్యున్నతికి చేసిన సేవలు చిరస్మరణీయ మన్నారు. భారత రాజ్యాంగాన్ని రూపోందిం చినప్పుడు బాబు జగ్జీవన్ రామ్ దళితుల హక్కుల కోసం ధైర్యంగా వాదించా రని తెలిపారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయ కులు బాబు, సంపత్ రావు, కిషోర్, బ్రమ్మయ్య, రాము, సలీమ్, మౌసిన్, తిరుపతి, రంగమ్మ, లక్ష్మీ, కృష్ణ, నాయక్,డప్పు సాయి తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం కృషి చేసిన గొప్ప నేత బాబు జగ్జీవన్ రామ్ నరేష్ ముదిరాజ్



మల్కాజిగిరి, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): సామాజిక సమానత్వం కోసం తన జీవితాంతం కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మల్కాజిగిరి టీడీపీ సమ న్వయకర్త, తెలుగు యువ త రాష్ట్ర ప్రధాన కార్యద ర్శి చింతల నరేష్ ముదిరా జ్ అన్నారు. బాబు జగ్జీవ న్ రామ్ జయంతి పుర స్కరించుకుని శుక్రవారం ఆయన మల్కాజిగిరిలోని బీజేఆర్ నగర్ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికో పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత వ్యవసాయరంగాన్ని అధునీకరించడంలోబాబు జగ్జీవన్ రామ్ పాత్ర కొని యాడదగినదన్నారు. జగ్జీవన్ రామ్ జయంతిని దేశం సమత దివస్ గా జరుపుకుంటున్న సంద ర్భంగా ఆ మహనీయుని సేవలను స్ఫూర్తిగా తీసు కుని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేద్దామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పితాని సత్య నారాయణ, రంగమ్మ, సాయికుమార్, తిరుప తి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శవంతం

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





ప్రజాజ్యోతి మెదక్,ఏప్రిల్, 05. భారతదేశ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా స్థానిక ఐడిఓసి కార్యాలయం సమావేశ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వాలన చేసి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవితం మన అందరికి ఆదర్శప్రాయమన్నారు. ఉన్నతమైన చదువు, ఆశయాల తోనే ప్రతి ఒక్కరి జీవితం బాగుపడుతుందన్నారు బాబు జగ్జీవన్ రామ్ జయంతి పెద్ద ఎత్తున జరుపుకోవడం మహనీయుల జీవిత చరిత్ర నేటి య-ువత తెలుసుకోవాలని మారుమూల కుటుంబంలో పుట్టి అత్యుత్తమ ఉప ప్రధాని స్థాయికి ఎదగడానికి వారు చేసిన కృషి ఎనలేనిదని మహనీయుల ఆశయ సాధనకు మనందరం పాటుపడాలని, బాబు బాబు జగ్జీవన్ రామ్ అనేక మంత్రి పదవులు ఇచ్చినా కూడా ఆ పదవులకు వన్నెతెచ్చిన మహానీయుడని కొనియాడారు నేటి యువత మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకుని గుణాత్మకమైన విద్యా విధానాలు నేర్చుకుని ఉన్నత పదవులు చేపట్టి నేటి సమాజం గుర్తుండిపోయేలా సేవా ఫలాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో డిఆర్ఓ పద్మశ్రీ, డి ఎస్ సి డి ఓ విజయలక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి నరసింహారావు ,తెలంగాణ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ అధ్యక్షులు నరేందర్ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మాజీ సంబంధిత ఎస్సీ సంక్షేమ శాఖ పాఠశాలల సంక్షేమ అధికారులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 'ఈటల' రోడ్‌షోకు..మంచి స్పందన



మల్కాజిగిరి, ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి): ఎన్నికల ప్రచారంలో భాగంగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గురువారం రాత్రి గౌతం నగర్ డివిజన్ లో నిర్వహించిన 'రోడ్‌షో' కు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ రోడ్‌షో లో మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు, పార్టీ నాయకులు, కార్య కర్తలు అధిక సంఖ్య లో తరలి వచ్చారు. రోడ్ షో ఆద్యంతం 'ఈటెల' పై పూలు చల్లి తమకున్న అభిమానాన్ని చాటుకు న్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లా డుతూ...ప్రధాని మోదీ చెప్పినట్లుగా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ 400 ఎంపీ సీట్లు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అందులో మల్కా జిగిరి తప్పకుండా ఉం టుందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల అభ్య ర్థులు ఎవరూ, గత ఐదేళ్లుగా ఇప్పటి వరకూ ఈ ప్రదేశాలకు రాలేదని స్థానికులే చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ అభివృ ద్ధి కార్యక్రమాలు జరిగినా, అవన్నీ ప్రధాని మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం చేసినవే అన్నా రు. ప్రధాని నరేంద్ర మోదీ పేదల కష్టాలు స్వయంగా చూసిన వారని, మనదేశం చంద్రున్ని తాకుతోంది, కానీ దేశ మహిళలకు కనీసం టాయిలెట్లు కూడా లేని పరిస్థితి ఆయనను కలచి వేసిందని చెప్పారు. వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడానికి దేశ వ్యాప్తంగా మహిళలకు స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమం ద్వారా టాయిలెట్లు కట్టించారని తెలిపారు. పేదలకు ఎలాంటి అకౌంట్లు లేని స్థితి నుండి ప్రతీ ఒక్కరికీ ఉచితంగా ధన్ జన్ యోజన ద్వారా జీరో బ్యాంకు ఎకౌంట్లు తెరిపించిన ఘనత మోదీ దే అన్నారు. నేడు ప్రతీ చిన్న వ్యాపారి వద్ద ఫోన్ పే, గూగుల్ పే వంటివి ఉన్నాయంటే అది మోదీ చలవేనన్నారు. నేడు పెద్ద పెద్ద దేశాలైన అమెరికా వంటి దేశాలు సైతం డిజిటల్ ట్రాన్సాక్షన్స్ అమలు చేయాలంటే పదేళ్లు పట్టిందని, కానీ భారత్‌లో కేవలం మూడే ళ్లలో దానిని సాధించామ న్నారు. అయోధ్య లో శ్రీరామ మందిరం ధ్వంసం తర్వాత తిరిగి నిర్మించ బడుతుందని ఎవ్వరూ కలలో కూడా అనుకోలేద న్నారు. అలాంటి అసాధ్య మైన పనిని, కేవలం మూడేళ్లలో ప్రధాని మోదీ సాధించారని చెప్పారు. ఒకప్పుడు ప్రపంచంలో అమెరికా ప్రెసిడెంట్ మాత్రమే బలమైన నేతగా గుర్తించబడ్డారు, కానీ నేడు ప్రపంచంలో బల మైన నేత ఎవరనే సర్వే చేస్తే భారత్ ప్రధానినరేంద్ర మోదీ పేరే ప్రముఖంగా వినిపిస్తోందన్నారు. నేడు మేకిన్ ఇండియా పేరుతో మొబైల్స్ మొదలుకొని, ఆపరేషన్ పరికరాలు, మిస్సైల్స్, రాకెట్లతో సహా భారత్‌లో రూపొందించబ డుతున్నాయని తెలిపా రు. కరోనా మహమ్మారి సమయంలో ప్రజలు వేల సంఖ్యలో మ-రణిస్తుంటే, ఇతర దేశాల నేతలు మీడియా ముందు కన్నీ ళ్లు పెట్టుకున్నారు. కానీ ప్రధాని మోదీ భారత ప్రజల్లో ధైర్యం నింపి, ప్రజ లందరికీ ఉచితంగా ఆహా రం అందించారని చెప్పా రు. దేశ ప్రజలందరికీ ఉచితంగా వ్యాక్సిన్ అందించారని, కరోనా నుండి వేగంగా కోలుకున్న దేశంగా భారత్ అగ్రస్థానం లో నిలిచిందన్నారు. మన పార్లమెంట్ నియోజక వర్గంలోని



38 లక్షల మం ది ప్రజలు ఆలోచించండి. నాడు కరోనా కాలంలో ధైర్యంగా పేషంట్ల వద్దకు వెళ్లి పరామర్శించిన మంత్రిని నేనే కావచ్చు. మన మల్కాజ్‌గిరికి కావ లసిన సకల సౌకర్యాలు కేంద్ర ప్రభుత్వం ద్వారా సాధిస్తానని ప్రమాణం చేస్తున్నాను. ఒక దీపం వేల దీపాలను వెలిగించి నట్లు, ఒకరు పదిమందికీ ఈ విషయంలో ఉ త్తేజం చేస్తే అందరూ బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని ప్రార్థిస్తున్నాను. ఒక దేశం ఒకే చట్టాన్ని తీసుకు వచ్చిన వ్యక్తి నరేంద్రమోదీ మాత్రమే. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లలో ఇలాం టి ప్రధానిని చూడడం ఇదే ప్రథమం అంటున్నా రు దేశప్రజలు. యువత అందరూ మోదీని మళ్లీ ప్రధానిగా కోరుకుంటు న్నారు. ఇతర దేశాల నుండి కూడా ప్రధాని మోదీని సాదరంగా ఆహ్వా నిస్తున్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంలో కానీ, ఇజ్రాయిల్, పాలస్తీనా యుద్ధంలో కూడా ప్రధాని మోదీ సలహాలను కోరుకుంటు న్నారని తెలిపారు. మొట్ట మొదటి సారి యూఏఈ లో హిందూ దేవాలయాన్ని ఏర్పాటు చేసింది ప్రధాని మోదీయే అన్నారు. మీ ఇళ్లకు బీజేపీ కార్యకర్తలు రాకపోయినా, మీకు పోలింగ్ బూత్‌ల సమాచారం ఇవ్వక పోయినా నేడు ప్రతీ ఇంట్లో మోదీ అభిమా నులే ఉన్నారు, వారే బీజేపీకి ప్రచార కర్తలుగా మారాతారన్నారు. ఎవరెన్ని చెప్పినా ఈ పార్లమెంట్ ఎలక్షన్లలో బీజేపీకే ఓటేస్తామని ప్రజ లు చెప్తున్నారని, మరో సారి ప్రధాని మోదీని ఇష్టంగా గెలిపించుకుం టామని నినాదాలు చేస్తున్నారన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి కోసం ఇక్కడి ప్రజలు 'కమలం' గుర్తుకు ఓటు వేసి బీజేపీని గెలిపించా లని ఈటల రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమం లో మౌలాలి కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ , సీనియర్ నేతలు శ్రీనివాస్ ముదిరాజ్, మేకల మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వేసేందుకు ప్రత్యామ్నాయ ధృవీకరణ పత్రాలు ఇవే

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ ప్రజాజ్యోతి 05,ఏప్రిల్** మే నెల 13.వ తేదీన జరగనున్న లోక్ సభ ఎన్నికల పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్ కార్డు)కు ప్రత్యామ్నాయంగా 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి కలిగి ఉండాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఐ.డి.ఓసి కార్యాలయంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రంలో గుర్తింపు ధ్రువీకరణ ఉపయోగపడే వాల్ పోస్టర్స్ ను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు గుర్తింపు కార్డు, ఆధార్, ఉపాధిహామీ జాబ్ కార్డు, బ్యాంకు, తపాల కార్యాలయం జారీ చేసిన ఫొటోతో కూడిన పాస్ బుక్, కేంద్ర కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్యబీమా స్మార్ట్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సెస్ కమిషనర్ ఇండియా(ఆర్జీఐ), నేషనల్ పాపులేషన్ రిజిస్టర్(ఎన్‌ఎఐ) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, భారతీయ పాస్ పోర్ట్, ఫొటోతో కూడిన పెన్షన్ పత్రాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్ యూలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగ గుర్తింపు కార్డులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జారీ చేసిన అధికారిక గుర్తింపు కార్డులు, కేంద్ర సామాజిక న్యాయ సాధికారతమంత్రిత్వ శాఖ జారీ చేసిన యూనిక్ డిజేబుల్ గుర్తింపు కార్డు (యూడీఐడీ)లు కలిగి ఉండాలనీ జిల్లా కలెక్టర్ చెప్పారు. బి ఎల్ ఓ లు అందించే ఓటర్ స్లిప్ అనేది పోలింగ్ కేంద్రాల సమాచారం తెలిపేందుకే ఉపయోగపడుతుందని, అది గుర్తింపు కార్డు కాదని అన్నారు. ఈ వాల్ పోస్టర్స్ ను అన్ని పోలింగ్ కేంద్రాలలో బహిరంగ ప్రదేశాలలో అంటి పెట్టి ప్రచార నిమిత్తం ప్రజలు తెలుసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ 12 కార్డులో ఏ గుర్తింపు కార్డు ఉన్న ఓటు వేయవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పద్మశ్రీ స్వీప్ నోడల్ అధికారి రాజిరెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి బ్రహ్మజీ, పంచాయతీ అధికారి ఎల్లయ్య మత్స్యశాఖ అధికారి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రూ 95 వేలు సిజ్



**మనోహరాబాద్, ఏప్రిల్ 05 ( ప్రజా జ్యోతి )** ఎన్నికల సమీపిస్తున్న వేళ ఎలాంటి ఆధారాలు లేకుండా మేడ్చల్ నుంచి తూప్రాన్ వైపు వెళ్తున్న కారులో 95 వేల రూపాయలు. కాళ్లకల్ జాతీయ రహదారిపై పోలీస్ చెక్ పోస్ట్ వద్ద సేజ్ చేసినట్లు మనోహరాబాద్ ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. మెదక్ జిల్లా తూప్రాన్ మండల్ రావెల్లి గ్రామానికి చెందిన బురుగుల జయరాం రెడ్డి, 95,000 సిజ్ చేసి రసీదు ఇవ్వడంతో పాటు డబ్బులను సిద్దిపేట డి టి ఓ కార్యాలయానికి తీసుకెళ్లినట్లు ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా డబ్బు తరలిస్తే ఎన్నికల దృశ్య చర్యలు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు.

# సత్యనారాయణ స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలి

– శ్రీ శ్రీ శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి

– వైభవంగా వార్షికోత్సవం

– సామూహిక సత్యనారాయణ వ్రతాలు విజయవంతం



**కొల్చారం ప్రజాజ్యోతి :** సత్యనారాయణ స్వామి అనుగ్రహం ప్రతి ఒక్కరిపై ఉండాలని వ్రతం చేసుకునే భాగ్యం అందరికీ కలగాలని రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి అనుగ్రహించారు. శుక్రవారం నాడు మండల కేంద్రమైన కొల్చారంలో శివాలయం వార్షికోత్సవం పురస్కరించుకొని 108 జంటలతో సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని స్వామి మాదానంద సరస్వతి స్వామి పర్యవేక్షణలో ప్రత్యేక పూజలతో ఘనంగా జరిపారు. ఆలయ ప్రాంగణం అంతా సత్యనారాయణ స్వామి నామస్మరణంతో మారు మ్రోగింది. ఈ సందర్భంగా మదనానంద సరస్వతి స్వామి వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరిలో పరమాత్ముడు ఉంటారని అన్నారు. శివాలయం ప్రాంగణం మొత్తం ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.. ఈ కార్యక్రమంలో.. జూలకంటి సంగమేశ్వర్... ముత్యం రఘు.వడ్ల ప్రభాకర్, రాజేందర్ గౌడ్, రాజిరెడ్డి తమ్మలి సంతోష్ కుమార్... వనమాల అనిల్ కుమార్.. ప్రేమ్ కుమార్.. శ్రీధర్ గౌడ్ . చింతల శేఖర్. డాక్టర్ యాదగిరి.. శ్రీశైలం రాజు.. శివాలయం పురోహితులు.. మురలీధర్ పంతులు... శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు..



# బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం

– షెడ్యూల్ క్యాస్ట్ సేవక్ సమితి అధ్యక్షుడు ముత్యాల సాయిలు



**కంగ్టి, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి)** సమాజం కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన సమ–రయోధుడు డా. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకం అని ఎస్సీ ఎస్ఎస్ కమిటీ అధ్యక్షులు ముత్యాల సాయిలు అన్నారు. శుక్రవారం కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో షెడ్యూల్ క్యాస్ట్ సేవక్ సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు అంబేద్కర్ సర్కిల్లో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమ–రయోధుడు సంఘసంస్కర్తగా , ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పోరాడిన బాబు బగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గైని మారుతి, జైపాల్, శ్రీపతి, బైదొడ్డి సాయిలు, గోపాల్, డీలర్ మాణిక్, రమేష్ ,రాజు, జగన్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ బహిరంగ సభను విజయవంతం చేయండి

– శివంపేట మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపు

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్



**శివంపేట ప్రజాజ్యోతి:** తుక్కుగూడలో రేపు జరిగే జన జాతర బహిరంగ సభకు శివంపేట మండల నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ పిలుపునిచ్చారు, గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం తుక్కుగూడ లో జరిగే జనజాతర బహిరంగ సభ కు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ కార్గే,రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ,వస్తున్నారని తెలిపారు,సమావేశానికి సాయంత్రం ఐదు గంటలకు వారు వస్తున్నారు అని కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సొంత వాహనాలలో శివంపేటకు1.00 గంట వరకు రావాలని కోరారు,శివంపేట నుండి భారీ ర్యాలీగా బయలుదేరి తుక్కుగూడ సభ ను విజయవంతం చేద్దామని అన్నారు,

# ఘనంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

– పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా

– వైస్ ఎంపీపీ రమాకాంత్ రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్



నర్సాపూర్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదినం వేడుకలు శివంపేట మండల కేంద్రంలో జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,శుక్రవారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన పురస్కరించుకుని పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అనంతరం శివంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పత్రాలు శ్రీనివాస్ గౌడ్, బాసంపల్లి రామా గౌడ్, ముద్దగల లక్ష్మీ నరసయ్య ,అశోక్, బసంపల్లి పోచ గౌడ్, రాజపేట వెంకటేష్,బసంపల్లి కృష్ణ గౌడ్, సత్యనారాయణ, మొదలగు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, భారీ ఎత్తున పాల్గొన్నారు,



# ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

- మైనార్టీ సోదరులను అన్ని విధాలుగా ఆదుకుంటాం
- ఎమ్మెల్యే డా మైనంపల్లి రోహిత్
- హాజరైన మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు





**మెదక్ ప్రజాజ్యోతి :** మెదక్ పట్టణంలోని క్రిస్టల్ గార్డెన్స్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన ఇఫ్తార్ విందు కార్యక్రమం కు ముఖ్యఅతిథులుగా నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్, మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులు నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. అనంతరం పండ్లు తినిపిస్తూ ఒక్కపొద్దు ను విడిచారు. అనంతరం ముస్లీం మతపెద్దలచే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, పట్టణ కౌన్సిలర్ లు, మాజీ కౌన్సిలర్ లు, ముస్లీం మత పెద్దలతో పాటు, ముస్లీం నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

# రామ్ లక్ష్మణుల మెదక్ అభివృద్ధికి కృషి చేస్తాం

- పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు స్పష్టం



**ప్రతినిధిమెదక్ ప్రజా జ్యోతి :** మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే మైనాంపల్లి రోహిత్ రావుతో కలిసి రామలక్ష్మణుల అభివృద్ధికి కృషి చేస్తామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో మైనార్టీలు మనకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఎమ్మెల్యే రోహిత్తో కలిపి అభ్యర్థి నీలం మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి నీలమ్మది మాట్లాడుతూ మెదక్ సెగ్మెంట్ ప్రజలు మైనంపల్లి రోహిత్ రావు ను గెలిపించిన విధంగానే తనను కూడా గెలిపించాలని అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు సీట్ కేటాయించడంతో మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని మైనార్టీలు బీసీ లందరూ ఏకతోటి పైకి వచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. నిండు మనసుతో తను ఆశీర్వదించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కొరారు. చరిత్ర కలిగిన మెదక్ స్వర్గీయులు ఇందిరా గాంధీ విజయ దుందుభి మోగించి దేశ రాజధానిలో ప్రధాని మంత్రిని చేసిన ఘనత మెదక్ ప్రజలకే దక్కిందని నీలం మధు గుర్తు చేశారు.అదే తరహాలో మనం కూడా గెలిపించాలని కోరారు.

# తాటి చెట్టుపై నుండి పడిన గీత కార్మికుడు దుద్దెడ చంద్రయ్య

- తీవ్ర గాయాలు కొనసాగించ లేడని వైద్యులు వెల్లడి
- రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలి
- గౌడ సంఘం అధ్యక్షుడు మామిడి తిరుపతి గౌడ





**హుస్నాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామానికి చెందిన గీత కార్మికుడు దుద్దెడ చంద్రయ్య ఏప్రిల్ 2వ తేదీన వృత్తిలో భాగంగా తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు క్రిందికి జారుతూ పడిపోయాడని గౌడ సంఘం అధ్యక్షులు మామిడి తిరుపతి గౌడ్ తెలిపారు. తక్షణమే స్థానికులు బాధితున్ని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. తాటి చెట్టు పైనుండి కింద పడడంతో వెన్నుపూసకు తీవ్ర గాయాలైనట్లు వృత్తిని కొనసాగించ లేడని వైద్యులు వెల్లడించినట్లు తెలిపారు. ప్రమాదం కు గురైన చంద్రయ్య వృత్తినే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నారని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

# అస్తవ్యస్తంగా రోడ్డు విస్తరణ పనులు

- నడి రోడ్డులో విద్యుత్ స్తంభాలు - నిలిచిపోయిన డ్రైనేజీ వ్యవస్థ







**ప్రజా జ్యోతి సిద్ధిపేట, కొండపాక :** ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయ లోపం, అధికారుల నిర్లక్ష్యం కారణంగా.. దుద్దెడ గ్రామస్తులకు రోడ్డు విస్తరణ సంతోషం కూడా లేకుండా పోయింది. గ్రామంలోని రాజీవ్ రహదారి నుంచి బందారం, తిమ్మయిపల్లి మీదుగా రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. రోడ్డు వేసే ముందు విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపి, డ్రైనేజీ లైన్లు నిర్మించి ప్రణాళిక బద్ధంగా పనులను చేపట్టాలి. కాని ఇక్కడ ఆర్ అండ్ బీ, విద్యుత్ శాఖల మధ్య సమన్వయ లోపం వలన స్తంభాలను పక్కకు జరపకుండా అలాగే ఉంచి రోడ్డు విస్తరణ చేపట్టారు. అంతే కాకుండా తారు రోడ్డు కోసం వినియోగించే కంకర మోరిలో పడటంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. దీంతో మురుగు నీరు ఎక్కడిక్కడ నిలిచి పోయి డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బతిని నీరు నిల్వ ఉండడం తో దుర్వాసన వస్తుందని, దోమలు విపరీతంగా పెరిగి ఇబ్బంది పెడుతున్నాయని, రోడ్డు విశాలంగా మారినా, మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండటంతో ప్రమాదాలు జరుగుతాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామస్తులు రోడ్డు విస్తరణ పనులు నిలిపివేశారు. విద్యుత్ స్తంభాలు రోడ్డు పై నుంచి తీసి పక్కకు వేసి రోడ్డు విస్తరణ పనులు కొనసాగించాలని స్పష్టం చేశారు. పనులను పర్యవేక్షిస్తున్న డి ఈ వెంకటేశం అక్కడే ఉండడంతో సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లడంతో డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరించి విద్యుత్ స్తంభాలను పక్కకు జరిపిన తర్వాతనే విస్తరణ పనులు కొనసాగిస్తామని తెలిపారు.

# రాజ్యాంగ మౌలిక సూత్రాలను దెబ్బతిస్తున్న కేంద్రప్రభుత్వం

- హుస్నాబాద్ చేరుకున్న రాజ్యాంగ రక్షణ యాత్ర




**హుస్నాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):** గత 4 రోజులుగా కొనసాగుతున్న రాజ్యాంగ రక్షణ యాత్ర శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రానికి చేరుకాగా నియోజకవర్గ నాయ కులు,ప్రజా సంఘాలు ఘన స్వాగతం పలికారు. జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మేడి అంజయ్య, వెన్న రాజు, రాష్ట్ర మాల సాంస్కృతిక కన్వీనర్ ఎలుక దేవయ్య లు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతిని పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ న్యాయం స్వేచ్ఛ, సమానత్వం, మూల స్తంభాలుగా మన భారత రాజ్యాంగాన్ని డా"బి.ఆర్ అంబేద్కర్ రూపొందిస్తే అది నచ్చని మనువాద మత తత్వ పార్టీలు ఈ ఎన్నికల్లో 400 ల సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అని అంటున్నారని అదే జరిగితే మౌలిక సూత్రాల పునాదులు ధ్వంసం అవుతాయి, జీవించే హక్కు, మాట్లాడే హక్కు కోల్పోతాం అందుకే ప్రతిఒక్కరు ఖండిచాల్సి ఉందన్నారు. అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కు ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు. జాతీయ మాల మహానాడుగా మా వంతు బాధ్యతగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాజ్యాంగ రక్షణ యాత్రను చేపడుతున్నాం సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రాజయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ అక్కన్నపేట మండలాల అధ్యక్షులు బూరుగు కిష్టస్వామి, యాస శ్రీనివాస్ హుస్నాబాద్ మండల కార్యదర్శి బందెల హరీష్ బాబు, హుస్నాబాద్ పట్టణ కార్యదర్శి బూరుగు సతీష్ కుమార్, హుస్నాబాద్, అక్కన్నపేట మండలాల సోషల్ మీడియా కన్వీనర్ గడ్డం సదానందం, జిల్లా నాయకులు సొల్లు రాజు, ప్రజా సంఘాల నాయకులు కొయ్యడ కొమురయ్య గౌడ్, గోపు సత్తిరెడ్డి, హరిబాబు గౌడ్, బత్తుల చంద్రమౌళి, బిక్యా నాయక్, పొలు సంపత్ ముదిరాజ్, మామిడి తిరుపతి గౌడ్, బత్తుల రవీందర్, అనగోని రమేష్ గౌడ్, నోముల బాలయ్య, కేడం కనకరాజు, నలువాల నవీన్, సాగుల వెంకటస్వామి, బందెల రాజయ్య, నలువాల నవీన్, నగేష్ తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి



**హుస్నాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతిని పురస్కరించుకొని డివిజనల్ పరిధిలోని ఐఓసి బిల్డింగులో అన్ని శాఖల అధికారులతో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మూర్తి బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ రుక్మిణి, ఆర్డిఓ ఆఫీసు సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తుక్కుగూడ కాంగ్రెస్ బహిరంగ సభను విజయవంతం చేయాలి

– హుస్నాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త బత్తిని శ్రీనివాస్ గౌడ్





**హుస్నాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):** ఈనెల 6వ తేదీన హైదరాబాద్ లోని తుక్కుగుడలో జరగనున్న జన జాతర భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, సానుభూతిపరులు, ప్రజలు హాజరుకావాలని హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్త బత్తిని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోని పేద ప్రజల రైతుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తయారుచేసిన మేనిఫెస్టోను తుక్కుగూడ సభలో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రముఖులు ప్రజలకు తెలియజేయనున్నారని వెల్లడించారు. ప్రకటించిన మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు గ్రామ గ్రామాన ప్రజల వద్దకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు. అనంతరం హుస్నాబాద్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సమన్వయకర్తగా నియమితమై మొదటిసారి హుస్నాబాద్ కు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు టిపిసిసి సభ్యులు కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బంక చందు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బోనగిరి రజిత తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షునిగా మహాదేవుని శ్రీనివాస్



**కొమురవెల్లి, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి)** కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మహాదేవుని ( శీ ని ఎ ా స నియామకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయం గాంధీభవన్ ను%శీ%డి ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీనివాస్ మాట్లాడుతూ తనను నియమించిన మాజీ ఎమ్మెల్యే జనగామ జిల్లా డిసిసి అధ్యక్షులు, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి మండలంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి




**ప్రజా జ్యోతి, సిద్దిపేట, కొండపాక :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి ని పురస్కరించుకొని ఈరోజు కొండపాక మండలంలోని వెలికట్ట క్రాస్ రోడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి చేసిన సేవలను స్మరిస్తు ఆయన ఆశయాలను నెరవేర్చాలని, భారత మాజీ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో ఉప ప్రధానిగా భారతదేశానికి ఎన్నో సంస్కరణలు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొమ్ము మల్లికార్జున్, కోఆర్డినేటర్ చిరంజీవి, మాజీ మండల అధ్యక్షులు అనంతుల నరేందర్, దుద్దెడ గ్రామ శాఖ అధ్యక్షుడు పంజా అఖిల్, కొండపాక సోషల్ మీడియా ఇన్చార్జ్ మెరుగు ప్రభాస్, వెలికట్ల గ్రామ ప్రధాన కార్యదర్శి దొమ్మట మహేష్, బీసీ సెల్ అధ్యక్షుడు కొమురవెల్లి శీను, యూత్ కాంగ్రెస్ దాసో శీను వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### విద్యార్థులు క్రమశిక్షణతో

# విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలి

– ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి

– ఘనంగా రావుస్ మై టెక్నో స్కూల్ వార్షికోత్సవ వేడుకలు






**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట పట్టణంలోని రావుస్ మై టెక్నో స్కూల్ వార్షికోత్సవాన్ని గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, పట్టణ టు టౌన్ సిఐ ఉపేందర్ హాజరై విద్యార్థులకు బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి .ఈ కార్యక్రమంలో స్కూల్ సీఈవో నిధిన్ రావు, ప్రిన్సిపాల్ బట్టు తిరుపతి, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పోలీసులతో దురుసుగా ప్రవర్తించిన ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

– ఇద్దరు వ్యక్తులను రిమాండ్ కుతరలించిన ఎస్సై రఘుపతి




**రాయపోల్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దురుసుగా ప్రవర్తించిన వ్యక్తులను రాయపోల్ ఎస్సై రఘుపతి అరెస్టు చేసి రిమైండ్ కు తరలించారు వీరాల్లోకెళ్తే గురువారం రాత్రి 9:30 నిమిషాలకు రాయపోల్ మండలం ఉదయపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, టెంకంపేట రామచంద్రం, నాగరాజుతాగిన మైకంలో రాయపోల్ పోలీస్ స్టేషన్కు వచ్చి విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బందితో గొడవపడి దుర్భాసలాడినారని ఆయన తెలిపారు. విధులలో ఉన్న బ్లూ కోర్ట్ సిబ్బంది వారికి సర్ది చెప్పే ప్రయత్నం చేయగా వారు వినకపోగా మీరు ఏమి చేయలేరు అంటూ రోడ్డుపైకి వెళ్లి వాహనాల్లో రాకపోకలకు అంతరాయం కలిగించి పోలీసు వారి విధులకు ఆటంకం కలిగించారు. బ్లూ కోర్ట్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన రాయపోల్ ఎస్సై రఘుపతి. అరెస్టు చేసి వారిని గజ్వేల్ కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ నిందితులను రిమాండ్ కు పంపించడం జరిగింది. ఇకపై కూడా ఎవరైనా పోలీస్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని రాయపోల్ ఎస్సై రఘుపతిహెచ్చరించారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల కపట ప్రేమ చూపుతోంది

**తొగుట ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి ):** రోజుల తరబడి కొనుగోలు కేంద్రాలలో రైతులు పడిగాపులు కాస్తున్న పట్టించుకోవడంలేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా తొగుట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన పొద్దు తిరుగుడు కొనుగోలు కేంద్రాన్ని పిఎసిఎస్ చైర్మన్ హరికృష్ణ రెడ్డి పరిశీలించారు. నామమాత్రంగా కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు. కొనుగోలు కేంద్రానికి రైతులు పొద్దుతిరుగుడును తీసుకువచ్చినప్పటికీ కొనుగోలు చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు పొద్దు తిరుగుడు నింపడానికి గోనే సంచులు కూడా లేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.రోజులు గడుస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో రైతును తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెల్లడించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుల నుండి పొద్దుతిరుగుడు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, లేదంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.రానున్న వారం రోజులలో యాసంగి వరి పంట చేతికి వస్తుందని,వచ్చిన ధాన్యాన్ని మార్కెట్ యార్డులో పోయడానికి సరైన స్థలం లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. వాతావరణ శాఖ వచ్చే ఏడు,ఎనిమిది తేదీలలో వర్షాలు పడతాయని తెలపడంతో పొద్దుతిరుగుడు రైతులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన నిర్ణయం తీసుకొని రైతులను ఆదుకోవాలని కోరారు.



# జన జాతర సభను విజయవంతం చేయాలి

- మండల అధ్యక్షుడు పడాల రాములు

- మీడియా సమావేశంలో మాట్లాడుతున్న దృశ్యం



**దౌల్తాబాద్ /రాయపోల్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పడాల రాములు అన్నారు. శుక్రవారం రోజున వారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల ముందు తుక్కుగూడలో జరిగిన బహిరంగ సభలో రాహుల్గాంధీ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. తర్వాత జరిగిన ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు అధికారంలోకి తీసుకువచ్చారని. సీఎంగా రేవంత్రెడ్డి కావడం, ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టేందుకు వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరిగిందన్నారు. ఎప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మాటమీద నిలబడుతుందని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. రేపు తుక్కుగూడలో జరగనున్న బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు లాలు, నాయకులు జల్లెల ఎర్రయ్య, సంపత్ రెడ్డి, మల్లారెడ్డి, భద్రయ్య మద్దెల మల్లయ్య, బ్యాగరి రాజు,యేసు,అల్వాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సిద్దిపేట బడిపిల్లల కథల పుస్తకావిష్కరణ

**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** బాలల వికాసానికి బాలసాహిత్యం ఎంతో అవసరం అలాంటి బాలసాహిత్యం బడిపిల్లలు రాయడం అట్టి నీతివంతమైన కథలు పుస్తకరూపంలో రావడం సంతోషమని చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్ అన్నారు. గతంలో సిద్దిపేట జిల్లా బడిపిల్లల కథలు రెండు పుస్తకాలు హైదరాబాద్ లోని దక్కన్ ప్రెస్ లో బాలచెలిమి, చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ మణికొండ వేదకుమార్, ప్రొపెసర్ రఘు, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీతలు చొక్కాపు వెంకటరమణ, కన్నెగంటి అనసూయ, బాలచెలిమి కన్వీనర్ గరిపల్లి అశోక్, సంపాదకులు ఉండ్రాళ్ళ రాజేశం చేతుల మీదుగా ఆవిష్కరణ జరిగింది. ఈసందర్భంగా వేదకుమార్ మాట్లాడుతూ బడిపిల్లల సాహిత్యం ఎంతగానో బాలల వికాసానికి తోడ్పడుతుందని, కల్మషం లేని బాలలు భవిష్యత్ తరాలకు నిర్మాతలని అన్నారు. సిద్దిపేట జిల్లాలో బాలసాహిత్య రచనలకు కొదువలేదని, బాలసాహిత్య వికాసంలో సిద్దిపేట ముందు నిలుస్తుందన్నారు. సిద్దిపేట బడిపిల్లల కథల పుస్తక సంపాదకులు, బాలసాహితీవేత్త ఉండ్రాళ్ళ రాజేశం బాలసాహిత్యంలో చేస్తున్న కృషిని అభినందించారు. 54 కథలతో రెండు సిద్దిపేట జిల్లా బడిపిల్లల కథల సంకలనాలు రెండుపుస్తకాలుగా ప్రచురించడం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ రచయితలు టి.వెదాంతసూరి, వి.ఆర. శర్మ, కృష్ణమూర్తి, జానకిరామ్, రామన్, సుదర్శన్, పద్మావతి, నీరజ, గిరిజ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# లోకసభ ఎన్నికల్లో హస్తం హవా

**జగదేవపూర్, ఏప్రిల్5(ప్రజాజ్యోతి):** లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు కొండయ్య అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ త్వరలో జరగనున్న లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలను అమలు చేశారని ప్రజలు ఇందిరమ్మ రాజ్యానికి జై కొడుతున్నారని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి ఇంటికి ప్రభుత్వ పథకం అందుతుందని పేర్కొన్నారు. ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన లోకసభ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మోగిస్తుందన్నారు.

## ఇంటింటి ప్రచారంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావు




**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంతకుముందు కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి, బిజెపి నాయకులు చీకోటి ప్రవీణ్ తో కలిసి శరభేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్ వద్ద మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీకి స్థానిక అభ్యర్థి దొరకకపోవడం బాధాకరం అని, వందల కోట్ల రూపాయలు తీసుకుని బీఆర్ఎస్ పార్టీ ఎంపీ సీట్లు అమ్ముకుంటుందని బీఆర్ఎస్ అభ్యర్థి, మాజీ కలెక్టర్ వెంకట్రామారెడ్డి నాన్ లోకల్ వ్యక్తి అని, రఘునందన్రావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి, నాయకులు వంగ రామచందర్ రెడ్డి , కొత్తపల్లి వేణుగోపాల్, పత్రి శ్రీనివాస్ యాదవ్, గోనె మార్కండేయులు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నీలం దినేష్, బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంగోని సురేష్ గౌడ్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మగోని పద్మ లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అబద్ధాలతో అధికారంలోకి వచ్చింది కాంగ్రెస్ పార్టీ

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్రావు



**జగదేవపూర్, ఏప్రిల్5(ప్రజాజ్యోతి):** అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాలను మోసం చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పేర్కొన్నారు. శుక్రవారం గజ్వెల్ లో మెదక్ ఎంపీ అభ్యర్థి, మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామరెడ్డి, ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి లతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలోకి రాగానే పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగులకు 3 డీఏ లు విడుదల చేస్తామన్నారని, వంద రోజులు గడిచినా విడుదల చేయలేదని, మూడుకు తోడు నాలుగు బకాయిలు పెండింగ్ పడ్డాయన్నారు.వంద రోజులు నిద్ర పోయినట్లు, నేడు అన్నిటికీ ఎన్నికల కోడ్ అని దాట వేస్తున్నారని, చిత్త శుద్ధి ఉంటే ఎన్నికల కమీషన్ అనుమతి తీసుకొని విడుదల చేయాలన్నారు. గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్యోగ, ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేశారని, కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని తెలపడం జరిగిందని గుర్తు చేశారు. పదవి విరమణ వారికి సైతం బెనిఫిట్స్ ఇవ్వాలంటే, బండ్లు ఇచ్చి మూడు ఏళ్ల తర్వాత చెల్లిస్తామని లేఖలు ఇస్తున్నారన్నారు. విరమణ చేస్తే వచ్చే ఆదాయంతో ఎదో ఒక ప్రయోజనం కోసం వారు ప్లాన్ చేసుకుంటారని, వారి ఆశలపై ప్రభుత్వం నీళ్లు చల్లుతుందన్నారు. ఉద్యోగుల మీద ఏసీబీ, విజిలెన్స్ రైడ్స్ పెరుగుతున్నాయని, వారిని విపరీతంగా వేధిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పీఆర్సీ మీద నిర్ణయం తీసుకోవాలన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లో రెండు మార్లు 73శాతం పీఆర్సీ ఇవ్వడం జరిగిందన్నారు. మీరు కూడా మెరుగైన పిఆర్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొల్ల కుర్మలకు వంద రోజులు గడిచినా గొర్రెలు ఇవ్వడం లేదు, వారు కట్టిన డిడిలు అయినా ఇవ్వడం లేదన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రెండో విడత గొర్రెల పంపిణీ చెయాలన్నారు. ముస్లింలకు పెద్ద పీఠ వేస్తామని ఎన్నికల్లో చెప్పిన కాంగ్రెస్ నాయకులు, నేడు క్యాబినెట్ లో ఒక్క ముస్లింలకు కూడా అవకాశం ఇవ్వలేదని, డోఖా చేశారన్నారు, ముస్లిం మైనారిటీలకు వక్ఫ్ కు జ్యుడీషియల్ పవర్స్ ఇస్తామని డోఖా చేశారని, మైనారిటీ గురుకులాలకు నిధులు విడుదల చేయకపోవడంతో మూత పడే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇమాం, మొజాం లకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదువేల వేతనం అందించగా, వారికి 12 వేలు ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనారిటీ లకు రంజాన్, క్రిస్మస్ సందర్భంగా తోపా, బట్టలు పంపిణీ చేసే వారమని, నేడు రంజాన్ పండుగకు తోపా నిలిపివేశారన్నారు. పోలీసు , హెూమ్ గార్డు ఉద్యోగుల కు రావాల్సిన రియంబర్స్ మెంట్, ఇతర బెనిఫిట్ లు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలన్నారు. 1వ తేదీన వేతనం అందడం లేవు అని, 5వ తేదీ వచ్చినా చాలా మంది ఉద్యోగులకు వేతనాలు అందలేవన్నారు. కొంత మందికి ఇచ్చి అంత మందికి ఇచ్చి నామని అసత్యాలు చెబుతున్నారని పేర్కొన్నారు. సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇముల నర్వలో శ్రీశ్రీశ్రీ జగదాంబ

# మాత శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవం

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ఆహ్వాన పత్రిక

అందజేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లింగం నాయక్

**కొత్తూరు ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని ఇముల్ నర్వ గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ జగదాంబ మాత శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవ కార్యక్రమానికి షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు శుక్రవారం గిరిజన నాయకులు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కొర్ర దశరథ నాయక్, రవి నాయక్, బాసు నాయక్, కేతావత్ కుమార్ నాయక్ తదితరులు ఉన్నారు.



# బడుగుల అభ్యున్నతికి ఆయన కృషి ఎనలేనిది

- మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్

- గున్గల్లో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**యాచారం, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** సమ సమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయులు, పేదల అణగారిన వర్గాల కోసం పోరాటం చేసిన ధీరుడు, భారత తొలి ఉప ప్రధానిహడొక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అనిహమాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ అన్నారు. స్వాతంత్ర సమరయోధులు, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం మండల పరిధిలోని గున్గల్ లో రామకృష్ణ యాదవ్ ఇతర కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం రామకృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. దళిత పీడిత వర్గాల కోసం, దళిత వర్గాల హక్కుల కోసం ఎంతగానో పరితపించిన మహనీయులని జీవిత పర్యంతం వరకు జీవితమంతా దేశం కోసం త్యాగం చేసి, బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో కృషి చేశారని జగ్జీవన్ రామ్ ను కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మచ్చ లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి కాశమల్ల యాదయ్య తదితరులు జయంతి వేడుకల్లో పాల్గొన్న వారిలో ఉన్నారు.



## మృతురాలి కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సాయం



**యాచారం, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి కుటుంబానికి అండగా నిలిచారు. మండల పరిధిలోని కుర్మిద్దలో అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం మంగలి అలివేలు మృతి చెందారు. అలివేలు కుటుంబ సభ్యులను గ్రామానికి చెందిన పలువురు నాయకులు, యువకులు శుక్రవారం పరామర్శించి ఓదార్చి ధైర్యం నింపారు. అనంతరం వారంతా పోగుచేసిన రూ. 18 వేల ఆర్థిక సహాయాన్ని అలివేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు తామెప్పుడు ముందుంటామని వారంతా పేర్కొన్నారు. అలివేలు కుటుంబాన్ని ఆదుకోవడానికి మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో జంగిలి రమేష్, గొట్టే శ్రీనివాస్, మల్కాపురం శివ శంకర్, సురిగి వెంకటేష్, నక్క శ్రీనివాస్, మల్కాపురం శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## విజయాన్ని పునర్నిర్వచిస్తోన్న 9ఎం ఫెర్టిలిటీ బై అంకుర హాస్పిటల్



**శేరిలింగంపల్లి: ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** మహిళలు,పిల్లల కోసం అంకుర హాస్పిటల్ యొక్క మార్గదర్శక విభాగం,9ఎం ఫెర్టిలిటీ, సహాయ పునరుత్పత్తి రంగంలో అద్భుత విజయాలతో తమ మొదటి వార్షికోత్సవాన్ని వైభవంగా జరుపుకుంటుంది. అధిక-నాణ్యత కలిగిన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన అంకుర హాస్పిటల్, వంధ్యత్వ సంరక్షణలో శ్రేష్ఠతకు ప్రతీకగా నిలిచేలా 9ఎం ఫెర్టిలిటీని పరిచయం చేసింది. గత సంవత్సర కాలంలో,9ఎం ఫెర్టిలిటీ పరిశ్రమలో అగ్రగామిగా నిలిచింది, అసాధారణమైన రీతిలో మెుత్తం 79.5%. విజయాలను నమోదు చేసింది. ఇటీవలి కాలంలో,9ఎం ఫెర్టిలిటీ విశేషమైన విజయ శాతం ను సాధించింది, గత మూడు నెలల్లో అత్యధికంగా 82% విజయవంతమైన రేటు నమోదు చేయటం తో పాటుగా గత ఆరు నెలల్లో స్థిరమైన రీతిలో 83% విజయాల రేటు నమోదు చేసింది. ఈ గణాంకాలు సంతానోత్పత్తి చికిత్సల పరంగా ప్రపంచ సగటును అధిగమించాయి,పునరుత్పత్తి వైద్యంలో శ్రేష్ఠతకు కొత్త ప్రమాణాన్ని ఏర్పరిచాయి. భారతదేశంలో, ప్రపంచవ్యాప్తంగా వంధ్యత్వ రేట్లు పెరుగుతూనే ఉన్నందున,ప్రత్యేకమైన వంధ్యత్వ సంరక్షణ కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి 9ఎం ఫెర్టిలిటీ విస్తరణకు సిద్ధంగా ఉంది. అంకుర హాస్పిటల్‌లోని సీనియర్ పీడియాట్రిషియన్,క్లస్టర్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ భువనేశ్వర్, నాసిక్, విజయవాడ, ఖమ్మం, తిరుపతిలలో కొత్త 9ఎం ఫెర్టిలిటీ సెంటర్‌లు,హైదరాబాద్ , పూణేలలో అదనపు శాఖల కోసం ప్రణాళికలను ప్రకటించారు,తద్వారా ప్రస్తుతం కేవలం 2 కేంద్రాలు- హైదరాబాద్ మరియు పూణేలో ఒక్కొక్కటి నుంచి 11 కేంద్రాల వరకు వీటి సంఖ్య విస్తరించింది.

## బాబు జగజీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** స్వతంత్ర సమరయోధుడిగా,సంఘసంస్కర్తగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షాపుల్లర్స్ కాలనీ లో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి, డాక్టర్ బిఆర్ అంబెద్కర్,జ్యోతి రావు పూలె విగ్రహాలకు కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా ,సంఘ సంస్కర్తగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డా|| బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప దార్శనికుడు అని,ఆయన సేవలు దేశము కోసం పడిన తపన ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అని,ఆత్మ విశ్వాసమే ఆయుధం గా దళితుల అభ్యున్నతి కోసం అణగారిన వర్గాల కోసం నిత్యం పాటుపడిన మహోన- ంభావుడు , అఖండ భారత ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన స్వతంత్ర సమర యోధులు. ఈ తరం ప్రజలకు ఆదర్శప్రాయం ఆయన జీవితం అని ఎమ్మెల్యే గాంధీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు,వివేకానంద నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర్ రావు,నాయి నేనీ చంద్రకాంత్ రావు, నర్సింహ,రవి,సోమయ్య,హరి,విద్యాసాగర్,పింటు, వెంకన్న,నాగేష్,బద్రి,సంతోష్, వినయ్,వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కదలి వెళ్దాం కదలి వెళ్దాం

- తుక్కుగూడలో జన జాతర బహిరంగ సభను విజయవంతం చేద్దాం
- ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ
- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మధ్యాహ్నం ఒకటి గంటలకు విజయలక్ష్మి ఆఫీస్ దగ్గరకి చేరుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి



**కొత్తూరు ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సీఎం ఎనముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న తుక్కుగూడలో నిర్వహించే కాంగ్రెస్ పార్టీ జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే, రాహుల్ గాంధీ పాల్గొననున్నారని ఒక ప్రకటన లో తెలిపారు. ఈ బహిరంగ సభకు ఎంపీపీలు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి పిలుపునిచ్చారు.

## కరువులో ఆదుకుంటున్న ఉపాధి హామీ పథకాన్ని రక్షించుకోవాలి

- తెలంగాణ వ్యకాసం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య
- ప్రతివారం కూలీలకు క్రమంగా డబ్బులు చెల్లించాలి




**యాచారం, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి):** ప్రజా పోరాటాల సారథి ఎర్రజెండా పోరాటాల వల్లే గ్రామాల్లో కూలీల వలసల నియంత్రణకై కాంగ్రెస్ ప్రభుత్వం కూలీలకు అనేక వసతులు కల్పిస్తూ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య అన్నారు. శుక్రవారం చింతపట్లలో ఉపాధి హామీ కూలీలు నిర్వహిస్తున్న పనుల వద్ద కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకోవడంతోపాటు వ్యకాసం సభ్యత్వ నమోదును కూలీలకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ పథకంలో అనేక మార్పులు చేస్తూ ఆర్థిక వనరుగా ఉన్న ఉపాధి హామీ అవకాశాలను దూరం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉన్న చట్టాల బలోపేతం కోసం పోరాటాలెన్నో చేసినా పట్టించుకోకుండా ఉన్న చట్టాలను తొలగించే పరిస్థితి దాపురించిందన్నారు. గ్రామంలో 9 వారాలుగా కూలీలకు డబ్బులు వేళకు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతివారం క్రమం తప్పకుండా డబ్బులు చెల్లించాలన్నారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలకు ఉదయం పూట మాత్రమే పని కల్పించాలని కనీస వేతన చట్టం ప్రకారం రోజు కూలీ రూ. 600లు ఇవ్వడం, ఏడాదిలో 200 రోజులు పని కల్పనతోపాటు కూలీల ఇతర సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మాజీ మండల అధ్యక్షులు సిహెచ్ సత్యం, కే రమేష్, బి యాదయ్య, ఎం జంగయ్య తదితరులు ఉన్నారు.

## క్యాండియా నిర్మాణ సంస్థలో భవనం పై నుండి పడి ఓ కార్మికుడు మృతి

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):** చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రమాదవశాత్తు నిర్మాణం లో ఉన్న భవనం పై నుండి పడి ఓ కార్మికుడు మృతి చెందిన సంఘటనచందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుల్ మోహర్ పార్క్ కాలనీ సమీపంలో నిర్మిస్తున్న క్యాండియార్ నిర్మాణ సంస్థ లో జరిగింది. బ్రతుకు దెరువు నిమిత్తం నగరానికి వచ్చి క్యాండియర్ అపార్ట్మెంట్ లో భవన నిర్మాణ కూలీగా వెస్ట్ బెంగాల్ కు చెందిన కైరుల్ మియా వయ-స్సు(34)పనిచేస్తున్నాడు పని చేస్తున్న క్రమంలో ప్రమాదవ శాత్తు భవనం 30 వ అంతస్తుపై నుండి కింద పడ్డ తీవ్ర గాయాల గురై ఘటన స్థలంలోనే మృతి చెందాడు. కార్మికులు చూస్తుండగానే పైనుంచి పడ్డ కైరుల్తీవ్ర రక్తస్రావం తో అక్కడికక్కడే మృతి చెందినట్లు చందానగర్ పోలీసులు తెలిపారు. నిర్మాణ దశలో ఉన్నఅపార్ట్మెంట్ లో పనిచేస్తున్న కార్మికులకు నిర్మాణ సంస్థ ఏలాంటి సేఫ్టీ పరికరాలు ఇవ్వడం లేదని కార్మికుల భద్రత సరిగ్గా చూసుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. మృతి చెందిన కార్మికుని కుటుంబానికి న్యాయం చేయాలని నిర్మాణ సంస్థ పై చర్యలు చేపట్టాలని కార్మికులుఆందోళన నిర్వహించారు. కార్మికుల ఆందోళన నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. తమ తోటి కార్మికుడు మృతి చెందడంతో ఆందోళన చేపట్టిన కార్మికులను పోలీసులు సముదాయించారు. ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడంతో భారీగా పోలీసులను మోహరించారు. చందానగర్ పోలీసులు దర్యాప్తు చేసి కేసు నమోదు చేశారు.





# అణగారిన వర్గాల అభివృద్ధికి జగ్జీవన్ రామ్ కృషి ప్రశంసనీయం

– ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి



యాచారం, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి): సమతావాది, స్వాతంత్ర పోరాట యోధులు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ మూలి మహేష్ ఆధ్వర్యంలో ఆ నాయకులు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆ నాయకులు మాట్లాడుతూ.. జగ్జీవన్ రామ్ ఉన్నత విద్యావంతులుగా తనదైన శైలిలో స్వాతంత్ర పోరాటంలో ముఖ్య భూమి తన పోషించారన్నారు. దేశాభివృద్ధిలో భాగంగా రాజ్యాంగ పరిషత్ నుంచి మొదలు పార్లమెంటులో ప్రధానమంత్రి పదవి కాకుండా తన పాలన దక్షతతో ఉన్నతమైన అన్ని మంత్రి పదవులు నిర్వహించారన్నారు. జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడుతూనే అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ళ జంగయ్య, బోడ ముత్యాలు, నియోజకవర్గ ప్రచార ఇన్చార్జి, చింతుళ్ళ సాయిలు, బోడ అబ్బయ్య, జోగు అంజయ్య, జోగు కృష్ణ, గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ తదితరులు ఉన్నారు.

# గొప్ప పరిపాలనదక్షుడు బాబు జగ్జీవన్ రామ్

– షాద్‌నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"

– షాద్‌నగర్‌లో ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

– హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యేలు బక్కని నర్సింహులు, చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

– దళిత సంఘాల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కు జయంతి నివాళి



కొత్తూరు ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) భారతదేశ గొప్ప పరిపాలనా దక్షుడు, గొప్ప జాతీయ మానవతా వాది దివంగత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు బక్కని నరసింహులు, చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలు అన్నారు. శు క్ర వారం భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం ముందర ఉన్న బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి వారు ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ దళిత సంఘ ప్రజాసంఘాల నాయకులు హాజరై ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ ఉప ప్రధాన మంత్రి, 50 ఏళ్ళ రాజకీయ జీవితంలో దాదాపు 40 సంత్స రాలు పార్లమెంట్ సభ్యులుగా, కార్మిక, రక్షణ వ్యవసాయ, శాఖల మంత్రిగా పనిచేసి దళిత బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దళిత నేత, గొప్ప పరిపాలన దృక్షుడు, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ అన్నారు. షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, బక్కని నర్సింహులు మాట్లాడుతూ.. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రైటర్ అయితే, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఒక ఫైటర్ అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కుల కోసం కోసం పోరాటం చేసి హక్కులను తీసుక వస్తె వాటిని అమలు అయ్యే విధంగా పార్లమెంట్లో మంత్రిగా ఉండి, ఆ చట్టం అమలు చేసిన ఘనత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ కే దక్కుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ దళిత సంఘాల నేతలు బాధే పల్లి సిద్దార్థ, టెలిఫోన్ వెంకటయ్య , జాంగారి రవి, సంఘాల నేతలు నేతలు అర్జునప్పా , జనార్ధన్, సాయన్న , వెంకటేష్ ప్రసాద్, లింగరం పెంటయ్య, బుచన్న, ఎర్ర లక్ష్మ య్య, బెరి లింగం, ఎర్ర నర్సింహులు, జాంగారి జంగయ్య, పోమల నర్సింహులు, కోర్టు సూపర్ డెంట్ జంగయ్య, శివ, రాములు, జంగయ్య, కాశన్న , కళ్యాణ్ రామ్, క్రాంతి కుమార్, ఎం సి రాజు,దాసరి శివ, కాంగ్రెస్ పార్టీ నేతలు కొంకల్ల చెన్నయ్య, జమృత్ ఖాన్, బస్వం, సుదర్శన్ గౌడ్, పురుషోత్తం రెడ్డి, మురళి మోహన్ అప్పి, దయానంద్, ఎలికట్ట శివ, లింగారెడ్డి గూడ అశోక్, సీతారాం, శ్రీహరి గౌడ్, దళిత సంఘాల నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివి..!

– నివాళులర్పించిన జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, ఎంపిటిసి కొమ్ము కృష్ణ



నందిగామ, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి): భారత మాజీ ప్రధాని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమైనవని జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, ఎంపిటిసి కొమ్ము కృష్ణలు అన్నారు. శుక్రవారం నందిగామ మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, తుప్పుడు నరసింహులు, వెంకటయ్య, సతీష్, నరసింహులు, రమేష్, శ్రీకాంత్, స్వామి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడలో జన జాతర విజయవంతం చేయండి..!

– మండల పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ



నందిగామ, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి): రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడలో శనివారం బహిరంగ జన జాతర సభను విజయవంతం చేయాలని నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నందిగామ మండల కేంద్రం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సోదరులు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# రైతులు వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి..!

– పిఎసీఎస్ చైర్మన్ అశోక్



నందిగామ, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి): నందిగామ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చేగూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పిఎసిఎస్ చైర్మన్ అశోక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళారులను నమ్మి రైతులు మోసపోకుండా వారి ధాన్య కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవాలని అన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి 2023 సాధారణ రకానికి 2183 చెల్లిస్తోందని చెప్పారు. ప్రతి రైతు ఆధార్ కార్డు పట్టా పాస్ బుక్ బ్యాంకు బుక్కు తీసుకొని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గోపాల్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

– పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి



చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి) బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శుక్రవారం చేవెళ్లలో జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద ప్రజల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని కొనియాడారు. దళితుల అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచులు టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, గంగి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి, నాయకులు ప్రభు లింగం, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టో విడుదలకు శ్రీకారం మన తెలంగాణ రాష్ట్రంలో

# బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలి

– కూకట్‌పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్

– జన జాతరను విజయవంతం చేద్దాం

– టీపీసీసీ అధికార ప్రతినిధి డా సత్యం శ్రీరంగం

కూకట్‌పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రేపు తుక్కుగూడ లో జరగబోయే "జన జాతర" సభను విజయవంతం చేయుటకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా కూకట్ పల్లి నియోజకవర్గ కో ఆర్డినేటర్ కోటంరెడ్డి వినయ్ రెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఈ సభకు కూకట్ పల్లి నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలనీ పేర్కొన్నారు. ఈ సభలోనే జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టోను విడుదల చేస్తారన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియచేసేందుకు కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గ బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## జగ్జీవన్ రామ్ అసలైన ప్రజాస్వామ్యవాది, సమర్థ పరిపాలనాదక్షుడు

– బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండా పిజెఆర్ నగర్ కాలనీలో బిజెపి నాయకులు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాబు జగ్జీవన్ రావ్ జయంతి కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి సీనియర్ నాయకులు నర్సింగ్ యాదవ్ తో కలిసి జగ్జివన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి వారి ఆశయాలను సాధించాలన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న బాబూ జగ్జివన్ రామ్ జన్మించారని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చిన సమర్థ పరిపాలనాధక్షుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. జగ్జీవన్ రావ్ గొప్ప ప్రజాస్వామ్య వాది అని కొనియాడారు. ఆయన నడిచిన బాట, అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి టప్పరగు బిజెపి నాయకులు సుధాకర్, చాంద్ పాషా, అంజన్న, బాలకృష్ణ, బాబ్జి యాదవ్, రాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

– జగ్జివన్ రామ్, మీరా కుమార్‌లను యువత ఆదర్శంగా తీసుకోవాలి

– కూకట్‌పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** దేశ ప్రధాని స్వర్గీయ బాబు జగ్జివన్ రామ్ సేవలు చిరస్మరణీయ మని కూకట్ పల్లి కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని పలు ప్రాంతాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి చిత్రపటాలకు పూలమాలలు వేసి శేరి సతీష్ రెడ్డి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ నీతి నిజాయితీ ధర్మానికి కట్టుబడి రాజకీయాల్లో కొనసాగాలని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె మీరా కుమార్ లోక్ సభ స్పీకర్ గా ఉన్న సమయం లోనే తెలంగాణ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందిందని అన్నారు. ఉద్యమం 60 ఏళ్ల కొట్లాట చివరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రజల చిరకాల ఆకాంక్ష అని అన్నారు. తెలంగాణ ప్రజల గుండెల్లో బాబు జగ్జీవన్ రామ్ తో పాటు ఆయన కుమార్తె మీరా కుమారి చిరస్థాయిగా నిలిచిపోతారని కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్, మీరా కుమారి లాంటి ఆదర్శ నేతలను ఇప్పటికైనా నాయకులు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, ఈ సంజీవరావు సీనియర్ నాయకులు, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, రఘు, సంతోష్, హాసీ టౌచర్, నల్లికాంత్, శ్రీధర్, మోయిస్, సీనియర్ నాయకురాలు పుష్పా రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షురాలు రేష్మ, ప్రసన్న కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల గొంతుక బాబు జగ్జీవన్ రామ్

– పామెన గ్రామంలో ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్ అని పామేన మాజీ సర్పంచ్ దావాల్ గారి గోపాల్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలోని పామేన గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ సర్పంచ్ దవాల్ గారి గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యూవతకు ఉత్యేజం. మాచలేని నిస్వార్థ నాయకునిగా భారత వనిలో చెరగని ముద్ర వెసుకున్న మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్. ఆనాటి సమాజంలో చదువుకు దూరమై దుర్భర జీవితం గడుపుతున్న దళిత దీనజనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. నేటి యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. పేద ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప సర్పంచ్ సరళ విజయ్ కుమార్, గౌండ్ల రాజు, విజయ్ కుమార్, బాలరాజ్ కృష్ణ, శంకర్ బాబూ,రాజు ప్రశాంత్ కుమార్ మలేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## పాపిరెడ్డి నగర్ ముఖద్వారానికి భూమి పూజ



కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తి ప్రధాన ముఖ ద్వారానికి శుక్రవారం భూమి పూజ చేశారు. పార్టీలకు అతీతంగా బస్తి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ప్రధాన అర్చకులు పరాంకుశం వెంకటాచార్యులు బస్తీ వాసులతో ప్రత్యేక పూజలు చేయించి కమాన్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చింతల్ లోని ఆర్ ఎన్ సి ఆసుపత్రి నిర్వాహకులు కమాన్ నిర్మాణానికి సహకరిస్తామని తెలియజేయడంతో పాటుగా పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బస్తివాసుల తరఫున ఆసుపత్రి యాజమాన్యానికి బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. బస్తి మహిళలు ఆసుపత్రి నిర్వాహకుల ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చంద్ర రెడ్డి మాట్లాడుతూ బస్తి అభివృద్దే ధ్యేయంగా ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించడంతోపాటుగా భావితరాలకు ఉపయోగపడేలా బస్తీ రూపురేఖలను మార్చి సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. బస్తి అభివృద్ధి లో తనకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులకు, బస్తి వాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆదర్శమైన బస్తీ కోసం ప్రతినిత్యం ప్రజల అందుబాటులో ఉంటానని చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నరసింహులు ముదిరాజ్ ,బస్తీ నేతలు చర్ల రామకృష్ణారెడ్డి ,అనంతరాములు , ధర్మారావు, కిరణ్ ,శోభారాణి ,శ్రీలత , సులోచన, కనకా రెడ్డి ,విజయ్ ,రాజేష్, వనం ఆంజనేయులు ,యాదగిరి మేస్త్రి ,ముత్యం వెంకట్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, పాండు గౌడ్ ,సత్యనారాయణ గౌడ్, సతీష్ , శ్రీనివాస్, బాల్ రెడ్డి ,నాయుడు, మల్లేష్ మేస్త్రి, రాజిరెడ్డి ,ఆరెన్సి హెచ్ ఆర్ శ్రీనివాస్ , వినయ్, కృష్ణ, ప్రసన్న, దివ్య, నవీన తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** మాజీ ఉప ప్రధాని డాక్టర్. బాబూ జగ్జీవన్ రామ్‌కు శుక్రవారం ఆయన 117వ జన్మదినం సంద్భంగా ఘనంగా నివాళు లర్పించారు. తెలంగాణ దళిత సంక్షేమ సంఘం ఆద్వర్యంలో బాలానగర్ చౌరస్తా వద్దగాలా జగజీవన్ రామ్ విగ్రహం వద్దా జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా స్థానిక ఎమ్మెల్యే, విగ్రహ దాత మాధవరం కృష్ణరావు హాజరుకాగ గౌరవ అధితులుగా కూకట్పల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ బండి రమేష్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు హాజరై ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ జగజీవన్ రామ్ గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని కొనియాడారు. అనేక పదవులను చేపట్టి భారతీయ రాజకీయ చరిత్రలో తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. జగ్జీవన్‌రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అందించిన సేవలు ఎనలేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, మహిళా కార్యదర్శి పుష్ప రెడ్డి, పులి శివ కుమార్ గౌడ్, మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్, దళిత ఐక్య వేదిక అధ్యక్షుడు ఎడ్ల ప్రభాకర్, ఎడ్ల కవిత, దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు అధిముల్లా రాము, కార్యదర్శి గిడిమెట్ల రమేష్, ముఖ్య సలహాదారు నల్ల విల్సన్, కోశాధికారి దాండు రవి కుమార్, గౌరవ అధ్యక్షుడు సుంకే రామన్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకే దీప్తి, కన్వీనర్ మేడి అశోక్, మీడియా కార్యదర్శి రవి స్టీవెన్సన్, చింత నర్సింగ్ రావు, జెరూపాతుల రవీందర్, ఎన్వి రత్నం, లక్షినారాయణ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## దేశానికి తొలి కార్మిక మంత్రిగా సేవలందించిన జగ్జీవన్ రామ్

చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్



**మొయినాబాద్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** భారత దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా డా. బాబూ జగ్జీవన్ రామ్ పనిచేసి కార్మిక రంగంలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చారని చేవెళ్ల కాంగ్రెస్ ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ కొనియాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పనిచేసిన గొప్ప పోరాట యోధుడని పేర్కొన్నారు. మొయినాబాద్ మండలంలోని హిమాయత్ నగర్ చౌరస్తాలో బాబు జాగ్జీవన్ రామ్ జయంతి సందర్బంగా శుక్రవారం నాడు ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా భీమ్ భరత్ మాట్లాడుతూ 1977 నుంచి 1979 వరకు భారత మాజీ ఉప ప్రధానిగా దేశానికీ ఎనలేని సేవలు అందించారని అన్నారు. 1940 నుంచి 1977 వరకు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) అనుబంధ సభ్యునిగా,1948 నుంచి 1977 వరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ప్రతినిధిగా కూడా పనిచేశారని తెలిపారు. కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా జాగ్జీవన్ రామ్ నిర్వహించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్. అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు కంజర్ల శేఖర్.షాబాద్ దాస్ సీనియర్ నాయకుడు కుశంగళ నవీన్, రవి యాదవ్, సీనియర్ నాయకులు, కుశంగళ నందు, సీనియర్ నాయకులు కట్టమీద నరసింహ, పూడూరు రమేష్, పూడూరు సామేల్,బైకని కుమార్ యాదవ్, లీగల్ సెల్ వాజీర్, మాజీ వార్డ్ సభ్యులు పల్లగొల్లా విజయ్ యాదవ్ మహ్మద్,పైల్ ధనరాజ్ గారు,శాంతి యువజన సంగం అధ్యక్షులు నరేష్ ముదిరాజ్. షాబాద్ ప్రవీణ్ సీనియర్ నాయకులు టీల్లు ఎల్లేశ్, రాజు కృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

– బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు



**చేవెళ్ల ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి):** స్వాతంత్ర సమ–రయోధుడు, సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరవలేనివని బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఆత్తేలి అనంత్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆ మహనీయుడు చేసిన త్యాగాలు, పోరాటాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా నాయకులు అశోక్, అడెడ్ల శ్రీనివాస్, కుంచం శ్రీనివాస్, కేశపల్లి వెంకట్రాంరెడ్డి, కృష్ణ గౌడ్, నితీష్ రెడ్డి, బండారి శేఖర్, బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# బాల సాహిత్యమే బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దగలదు

– బాలచెలిమి పత్రిక సంపాదకులు మణికొండ వేదకుమార్



**హైదరాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** బాల సాహిత్యమే బాలలను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దగలదని పలువురు వక్తలు అన్నారు. బాలచెలిమి పిల్లల వికాస పత్రిక సంపాదకులు మణికొండ వేదకుమార్ ఆధ్వర్యంలో గతేడాది మేలో బాలలకు, పెద్దలకు ప్రత్యేకంగా నిర్వహించిన పర్యావరణ కథల పోటీలలో ఎంపికైన కథలను బాలచెలిమి–చిల్డ్రన్స్ ఎడ్యుకేషనల్ అకాడమీ వారు విద్యార్థులు రాసిన కథలు, పెద్దలు రాసిన పిల్లల కథలుగా రెండు ప్రత్యేక కథా సంకలనాలను ముద్రించి ఆ ఆవిష్కరణను దక్కన్ ప్రెస్ అజామాబాద్ వేదికగా మణికొండ వేద కుమార్ అధ్యక్షత శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. ఇదే వేదికపై బాల చెలిమి ముద్రించిన 'కథల బడి' కరీంనగర్ జిల్లా, టిఎస్ మోడల్ స్కూల్ బడి పిల్లల కథా సంకలనం, బాలచెలిమి పిల్లల వికాస పత్రిక జనవరి, ఫిబ్రవరి, మార్చి సంచికలను ఆవిష్కరించారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలైన చొక్కాపు వెంకటరమణ, ఉస్మానియా యూనివర్సిటీ ఆచార్యులు, ప్రముఖ విమర్శకులు ఎస్.రఘు, ప్రముఖ బాల సాహితీవేత్త గరిపల్లి అశోక్, డాక్టర్ భూపాల్, కన్నెగంటి అనసూయ ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో బాల చెలిమి కో–ఆర్డినేటర్ సయ్యద్ ఖైజర్, న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించిగా అమరవాది నీరజ, డా.విఆర్.శర్మ, పైడిమరి గిరిజలతో పాటు బాల సాహితీవేత్తలు శాంతి ప్రబోధ, మొలక పత్రిక సంపాదకులు వేదాంత సూరి, కృష్ణారావు, పుప్పాల కృష్ణమూర్తి, డాక్టర్ ఉప్పల పద్మ, డా.మండల స్వామి, జానకిరామ్ పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన బత్తిని రామ్ కుమార్

**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి ని శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ య–ువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తిన రాంకుమార్ గౌడ్ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు



## అణగారిన వర్గాల అభ్యున్నతికి

# బాబు జగ్జీవన్ రామ్ అలుపెరుగని పోరాటం



**మొయినాబాద్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి):** అణగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన పోరాట యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గన్నేపాగ నర్సింగ్ రావు కొనియాడారు. స్వాతంత్ర సమర యోధుడు సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు మొయినాబాద్ మండల పరిధిలోని చిన్న మంగళారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నేపాగ నర్సింగ్ రావు మాట్లాడుతు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ తొలి ఉప ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి అణగారిన వర్గాల కోసం అలుపెరుగని పోరాటం చేసిన పోరాట యోధులని కొనియాడారు. అంతే కాక అతి పిన్న వయసులోనే పొలిటికల్ కింగ్ మేకర్ గా పేరు ప్రఖ్యాతులు పొందిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. అదేవిధంగా సమ–సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని పోరాటం చేసి ప్రపంచ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్న గొప్ప రాజకీయ నాయకులని అన్నారు. నేటి యువత బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు నాగులపల్లి రాములు, ఓబీసీ అధ్యక్షులు ప్రొద్దటూరి భిక్షపతి, సీనియర్ నాయకులు పులగూర్ల గోపాల్ రెడ్డి, యువ నాయకులు అవిషిపేట ఆంజనేయులు, గ్రామ పెద్దలు కొంగల్ల యాదయ్యా, అవిషిపేట వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నడిమింటి పద్మారావు, ఉపాధ్యక్షులు చేగూరి వినోద్ కుమార్, నాయకులు త్యామ సురేష్, నడిమింటి ప్రవీణ్, జాంగీర్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్

# అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు అమెరికాలో కూతురు జనంపల్లి ప్రణతి, అల్లుడు కొండ రవికుమార్ రెడ్డి, మనుమరాలు కొండా రుహానిక, మనుమడు ప్రహస్ కేకు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఎన్ఆర్ఐ పాలెం రవికుమార్, బి రాజు సుజిత్ వెంకట్రావు, విష్ణువర్ధన్ గోపాల్ రెడ్డి, ఎన్నారై వాకింగ్ అసోసియేషన్ అధ్యక్షులు మూర్తి, మోహన్ కుందా డాక్టర్ మెహతా కళ్యాణ్ సింగ్ పటేల్ తదితరులు పాల్గొని జన్మదిన వేడుకలు ఘనంగా యూఎస్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ వేడుకలో పాల్గొన్న వారి అందరికీ పురంధ రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ మిత్రులకు, బంధువులకు, మీడియా సోదరులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# జన జాతరను విజయవంతం చేద్దాం..

– మక్తగూడ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బోకుల రాజు

**కొత్తూరు ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** తుక్కుగూడ లో జరగబోయే "జన జాతర" సభను విజయవంతం చేయాలని మక్తగూడ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బోకుల రాజు అన్నారు. ఈ సందర్భంగా బోకుల రాజు మాట్లాడుతూ..ఈ సభకు షాద్ నగర్ నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.



# గొప్ప రాజకీయవేత్త బాబు జగ్జీవన్ రామ్

– ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం

– ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బాబూజీ జయంతి వేడుకలు



**చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):** భారత దేశ మాజీ ఉప ప్రధాన మంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారత దేశ ఉప ప్రధాన మంత్రి, 50 ఏళ్ళ రాజకీయ జీవితంలో దాదాపు 40 సంత్స రాలు పార్లమెంట్ సభ్యులుగా, కార్మిక, రక్షణ వ్యవసాయ, శాఖల మంత్రిగా పనిచేసి దళిత బహుజనుల అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప దళిత నేత, గొప్ప పరిపాలన దక్షకుడు,డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించాలని ఆలిండియా అంబేద్కర్ సంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల నియోజవర్గ అధ్యక్షులు ఎర్పుల యాదగిరి, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, బేగరి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

– నివాళ్లర్పించిన డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా గాంధీ సంస్థలు గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీజ్ఞాన్ ప్రతిష్ట సంస్థల ఆధ్వర్యంలో గాంధీ భవన్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాంధీ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ భారత ఉప రాష్ట్రపతిగా పదవికి వన్నె తెచ్చారన్నారు. స్వాతంత్రోద్యమంలో ఆయన కృషి మ–రువలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి కె.సుభాష్ చంద్ర, రమణారావు హైకోర్టు అడ్వకేట్, లీలా కృష్ణ సైబర్ సెక్యూరిటి ఎక్స్పర్ట్, బిక్షపతి, ఆనంద్, గాంధీ సంస్థల రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ టి.సురేందర్ సమన్వయ కమిటీ సభ్యులు పల్నాటి హరిదీప్ రెడ్డి, వై.శివారెడ్డి, డి.శివ కిషోర్ రెడ్డి, కే.రఘురాం తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## పార్లమెంటులో మాదిగలకే స్థానం లేకుండా చేసిన మాదిగ ద్రోహి "రేవంత్ రెడ్డి"..!

- ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ
- షాద్ నగర్ చౌరస్తాలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం
- ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్‌కు తరలింపు



**నందిగామ, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):** 17 పార్లమెంటు స్థానాల్లో నాలుగు శాతం లేని రెడ్లకు ఆరు సీట్లు కేటాయించి 50% పైగా ఉన్న బీసీలకు రెండు స్థానాలు కేటాయించి 12 శాతానికి పైగా ఉన్న మాదిగలకు స్థానమే లేకుండా చేసిన కాంగ్రెస్ పార్టీ మాదిగల ద్రోహి అని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుదామని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ మాదిగ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నరసింహ మాదిగ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సీటును కాపాడుకోవడం కోసం మాలలతో కుమ్మక్కై రేవంత్ రెడ్డి ని నమ్మిన మాదిగలరని మోసం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కాదని రెడ్ల మాలల ప్రభుత్వమని విమర్శించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి స్థానికేత్రుడై ఉన్న మల్లురవిని కేటాయించడం అన్యాయం అని అదే విధంగా అతని సోదరుడు మల్లు భట్టి విక్రమార్క ఇప్పటికే ఉప ముఖ్యమంత్రి పదవిని చేజిక్కించుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంకా అనేక పార్లమెంటు నియోజకవర్గాల్లో మాదిగలకు సామాజిక న్యాయం జరగలేదని వివరించారు. మాదిగలను అణగదుకుతున్న ఈ ప్రభుత్వాన్ని పాతాళానికి తొక్కిస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్ట గళ్ళ ప్రశాంత్ మాదిగ, ఆనెగళ్ళ ఆనంద్ మాదిగ వినోద్ మాదిగ చెందగల అశోక్ మాదిగ మామిళ్ళపల్లి శ్రీనివాస్ మహేందర్ మాదిగ జంగయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో భేటీ ఐన గున్న రాజేందర్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డితో తెలుగు రాష్ట్రాల గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ–గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి శుక్రవారం సీఎం నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. సుస్థిర అభివృద్ధి మార్గాన్ని ఎంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రణాళికా బద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నారని రాజేందర్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలనను అందిస్తోందని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలుపుకున్నారని డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎంపీ స్థానాలను గెలుచుకోవడం ఖాయమని రాజేందర్ రెడ్డి తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గాంధీ సిద్ధాంతాలు అమలు చేస్తూ గాంధీ చూపిన మార్గంలో పయనిస్తున్నారని రాజేందర్ రెడ్డి కొనియాడారు. ఈ భేటీలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, ప్రజా కవి అందెశ్రీ కూడా ఉన్నారు.

### సగరులను బీసీ 'ఎ' లోకి మార్చాలని

## మంత్రి శ్రీదర్ బాబుకు సగర సంఘం వినతి

- సాగర సంగ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్



**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్రంలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చాలని కోరుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ వినతి పత్రాన్ని అందజేసింది. శుక్రవారం తుక్కుగూడలో సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మంత్రిని కలిసి ఎన్నికల మేనిఫెస్టోలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చే అంశాన్ని పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం గౌరవ సలహాదారులు కేపీ రామ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ గౌరవాధ్యక్షులు అక్కని వెంకటస్వామి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర,రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, గ్రేటర్ సంయుక్త కార్యదర్శి నాగరాల రామకృష్ణ సగర తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన

- గూడూర్ తాజా మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా
- తుక్కుగూడ జన జాతర సభను విజయవంతం చేద్దాం

**కొత్తూరు ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రేపు తుక్కుగూడ లో జరగబోయే "జన జాతర" సభను విజయవంతం చేయాలని తాజా మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా అన్నారు. ఈ సందర్భంగా దయానంద్ గుప్తా మాట్లాడుతూ..ఇచ్చిన హామీలను అమలుపరుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఈ సభకు షాద్ నగర్ నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.



### ఇఫ్తార్ విందులో పాల్గొన్న కేశంపేట

## జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

**కొత్తూరు ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని గ్రీన్ పార్క్ ఫంక్షన్ హాల్ లో సభ్యాసుల్తాన, ఆలియా సుల్తానా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కేశంపేట జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రంజాన్ మాసం ముస్లింలకు చాలా పవిత్రమైందని నెల రోజుల పాటు ముస్లిం సోదర సోదరీమణులు కఠోర దీక్షలతో ఉపవాసాలు ఉంటారని,అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.



## ఛలో తుక్కుగూడ "జన జాతర"

- మున్సిపాలిటీ నుండి భారీగా పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయండి..!
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాతుక పెంటయ్య యాదవ్

**కొత్తూరు ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడలో శనివారం జరిగే జన జాతర భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బాతుక పెంటయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కొత్తూరు మున్సిపాలిటీ నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, సోదరులు తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.



## బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

- అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తిమ్మాపురం నాగేశ్వరరావు



**కొత్తూరు ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)** దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయ అని అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తిమ్మాపురం నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కొత్తూరు మున్సిపాలిటీ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి అంబేద్కర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తిమ్మాపురం నాగేశ్వరరావు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాబు జగ్జీవన్ రామ్ నీతి నిజాయితీ ధర్మానికి కట్టుబడి రాజకీయాల్లో కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన ఇద్దరు మిత్రులు

## స్థానిక మాజీ సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

## పాల్గొన్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భీమ్ భరత్

చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి):
ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని చేవెళ్ల మాజీ సర్పంచి శైలజ అగిరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని కెసిఆర్ గార్డెన్లో ముస్లిం సోదరులకు మాజీ సర్పంచ్ బండారి శైలజ



ఆగి రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ చేవెళ్ల నియోజకవర్గ ఇన్చార్జి బీమ్ భరత్ పాల్గొన్నారు. ఈ ఇఫ్తార్ విందుకు అనంతరం ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షలను విడిచారు. ముస్లిం సోదరులకు ఈద్ ముభారక్ శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ... రంజాన్ మాసం ముస్లిం సోదరులకు ఎంతో పవిత్రమైనదని అన్నారు. ముస్లిం సోదరులు 40 రోజులు ఎంతో పవిత్రంగా ఉపవాసాలు ఉంటూ భక్తిశ్రద్ధలతో అల్లాను పూజిస్తారు. సర్వమత సారం ఒకటేనని మనుషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ బోర్డ్ సభ్యుడు చింపుల సత్యనారాయణ, జనార్ధన్ రెడ్డి, మధుసూదన్ గుప్తా, సురేందర్



రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య గౌడ్, పడాల రాములు, టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, రవీందర్ రెడ్డి, పెంటారెడ్డి, శివకుమార్ గుప్తా, వెంకటేష్ బాబు, రామ్ రెడ్డి, తరుణ్, మాణిక్యం, మద్దేల శ్రీనివాస్, పాండు యాదవ్, మహేష్, భాను, పాండు గౌడ్, ఎండి ఏజాస్, బషీర్, బాబర్, మహమ్మద్, నజీర్, గైజుద్దీన్, ఇంతియాజ్, ఫయాజ్, ఆదిల్, కరణ్, ఫరీద్, అఫ్రోజ్, లైక్, రఫిక్, వివిధ గ్రామాల ముస్లిం సోదరులు చేవెళ్ల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఎపిఎల్ క్రికెట్ టోర్నమెంట్

### - ఫైనల్ లో విజేతగా నిలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగుళూర్.

నందిగామ, ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి):
నందిగామ మండల కేంద్రంలో నిర్వహించిన ఎపిఎల్ సీజన్ - 4 క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం విజయవంతంగా పూర్తయింది. డిఎల్ఎఫ్ క్రీడా వేదికగా గత నాలుగు రోజుల నుంచి కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంటులో ఫైనల్ మ్యాచులో రాయల్ చాలెంజర్స్ బెంగుళూర్ (ఆర్ సిబి), చెన్నై సూపర్ కింగ్స్ టీములు తలపడ్డాయి. ఎంతో ఉత్కంఠంగా సాగిన ఫైనల్ మ్యాచులో రాయల్ చాలెంజర్స్ బెంగుళూర్ గెలుపొందింది. ఈ ఫైనల్ మ్యాచుకు ముఖ్య అతిథులుగా ఎంపిటిసి కొమ్ము కృష్ణ, మాజీ విద్యా కమిటీ చైర్మన్ జాంగారి రాములు, ఏకుల అంజయ్య, పూర్ణం రాములు పాల్గొని టాస్ వేసి మ్యాచును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి కొమ్ము కృష్ణ



మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఎవ్వరు నిరాశ చెందవద్దని అన్నారు. క్రీడాకారులకు తమవంతు సహాయ సహకారాలు ఎల్లప్పటికీ ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్క ఉత్సవ కమిటీ సభ్యులు, క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో వెల్ జాల్ గ్రామంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

(ప్రజా జ్యోతి ఏప్రిల్5/ తలకొండపల్లి)
కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం వెల్జాల్



గ్రామంలో పవిత్ర రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులకు బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పాటించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో అల్లా అనుగ్రహంతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. రంజాన్ పండుగ అందరికి సంతోషాన్ని అందించాలని మనసారా కాంక్షిస్తూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు మూజీబూర్ రెహమాన్ పిఎసిఎస్,వైస్ చైర్మన్ కున రవి, శ్రీరామ్,పొద్దుటూరి రాజు, ఇమాంఇంతియాజ్, రషీద్,నయ్యూమ్,షఫీ,సయ్యిద్,సలీమ్,గులాం హుసైన్, జాఫర్,అబ్బాస్, సుబాన్,థారుద్దీన్,అహ్మద్,తదితరులు పాల్గొన్నారు



## వికారాబాద్ డిపోలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వికారాబాద్ ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి)
వికారాబాద్ పట్టణ కేంద్రంలో బస్సు డిపో కార్యాలయం నందు,ఎస్సీ ఎస్టీ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల సందర్భంగా ఫోటోకు పూలమాలలు వేసి వారి సేవలను,కే,అంజయ్య, దేవయ్య,కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... సమాజంలో అణగారని వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘసంస్కర్త,స్వాతంత్ర సమరయోధుడిగా,భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ అని అన్నారు , సంఘ సంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన మహనీయుడు అని అన్నారు. మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికినమస్సుమాంజలిలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య,హనుమంతు, వెంకటేష్,పెంట్యానాయక్, తదితరులు పాల్గొన్నారు.

## పుట్టు పంచెలు కార్యక్రమానికి హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి):
వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్ లో గంగారంకు చెందిన శ్రీకాంత్, స్వప్న దంపతుల కుమారులు రక్షిత్, సాత్విక్ ల పుట్టు



పంచెల కార్యక్రమానికి రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి నాయకుడు రఘుపతి రెడ్డి, టియుడబ్ల్యూజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీధర్, నాయకులు పోకల్కార్ బాబులాల్, రాజు, రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న పాస్పోర్ట్ ముఖ్య పత్రాలు ఆచూకీ లభిస్తే అందించండి

కోడంగల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి న్యూస్::
తప్పి పోయిన తన పాస్ పోర్ట్ మరియు ముఖ్య పత్రములు ఆచూకీ తెలిస్తే దయచేసి తనకు అందించాలని బొంమ్రాస్పేట్ మండల కేంద్రానికి చెందిన దినసరి కూలి విజ్ఞప్తి చేశాడు. మండల కేంద్రానికి చెందిన





దాసరి మొగులప్ప బ్రతుకు దెరువు కై అరబ్బు దేశాల కు వెల్లి వస్తూ ఉండేవాడు. ఈ క్రమం లో సోమవారం కువైట్ దేశం వెళ్ళడానికి వివిధ రంగాల వారికి హైదరాబాద్ లోని ప్రయివేట్ కార్యాలయం లో ఇంటర్వ్యూలు జరుగుతుండగా బొంరస్ పేట్ నుండి హైదరాబాద్ కు అతడు బయలు దేరి వెళ్ళాడు. కాగా బొంరస్ పేట్ నుండి తున్కి మెట్ల వరకు ఆటో లో అక్కడి నుండి ప్రయివేట్ వాహనం లో బాధితుడు హైదరాబాద్ కు వెళ్ళాడు. ఈ క్రమం లో ప్లాస్టిక్ కవర్ లో యున్న ఇతర ధ్రువీకరణ పత్రాలతో పాటు తన పాస్ పోర్ట్ తప్పి పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. మండల వాసులకె గాని లేక ఇంకా ఎవరికైనా తప్పి పోయిన తన పాస్ పోర్ట్ తో ఉన్న ప్లాస్టిక్ కవర్ ఆచూకీ లభిస్తే తన మొబైల్ నంబర్ 9515260052 కు సమాచారం అందించాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి

యాలాల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి
యాలాల మండల కేంద్రంలో శుక్రవారం పేరి రాజేందర్ రెడ్డి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రత్యేకగా నిలుస్తుంది అన్నారు. రంజాన్ మాసం ముస్లింలకు చాలా పవిత్రమైనది నెల రోజులపాటు సోదరి సోదరీమణులు దీక్షలతో ఉపవాసాలు ఉంటారని అల్ల ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కోఆప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబా, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు



## చలో...తుక్కుగూడ కాంగ్రెస్ జన జాతర సభను విజయవంతం చేద్దాం

దోమ,ఏప్రిల్ 5 ( ప్రజా జ్యోతి ) :
లోక్ సభ ఎన్నికల సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి,పిసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గంలో ని తుక్కుగూడ లో రేపు ఏప్రిల్ 6 న నిర్వహించే జన జాతర సభ కు ముఖ్య అతిథులు గా ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ విచ్చేస్తున్నారు.అదేవిధంగా ఈ సభ లో కాంగ్రెస్ మేనిపేస్టో ని కూడా ప్రకటించబోతున్నారు కావున పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి, మోత్కూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆనంద్ కోరారు.ఈ సభ కు మోత్కూర్ గ్రామం నుండి ఉదయం 11 గంటలకు బస్సు మీటింగ్ కు బయలుదేరుతుంది,కావున గ్రామంలో ని కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని తెలిపారు.



## నవాబుపేట్ మండల బి ఆర్ ఎస్ బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక

నవాబుపేట్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)
నవాబుపేట్ మండల పరిధిలోని ఆయా గ్రామాలకు సంబంధించిన సర్పంచులు గ్రామ ప్రజలు బి ఆర్ ఎస్ బిజెపి





నాయకులు గురువారం చేవెళ్ల నియోజకవర్గ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బీమ్ భారత్ ఆధ్వర్యంలో చేరడం జరిగింది. లింగంపల్లి మాజీ సర్పంచ్ ఎస్ నరసింహులు,నారే గూడా మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి,పరమయ్య,మాజీ ఉపసర్పంచ్ రమేష్ రెడ్డి,గొల్లగూడెం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,మాదిరెడ్డిపల్లి మాజీ ఉపసర్పంచ్ శ్యామయ్య,మరియు గ్రామస్తులు, పిఎసిఎస్ డైరెక్టర్ మినపల్లి కాలం అంజయ్య,మండల సీనియర్ నాయకులు, బి శివరాజ్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్

కొడంగల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి న్యూస్::
కొడంగల్ మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీపీ ముద్దప్రదేశముక్ ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందు మత సామ-రస్యానికి ప్రత్యేకత గ నిలుస్తుంది అన్నారు.రంజాన్ మాసం ముస్లింలకు చాలా పవిత్రమైనదని నెల రోజులపాటు సోదరి సోదరీమణులు ఉపవాస దీక్షలతో ఉంటారని వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్తా , శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఏనుగుల భాస్కర్ , మురారి వాసిష్ట , మాజీ సర్పంచ్ గౌసన్ మరియు ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## నవాబుపేట్ మండల కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి

నవాబుపేట్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి)
నవబుపేట్ మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.
డా. బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆయన విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ సామాజిక రాజకీయ ఉద్యమాలను ఏకకాలంలో నడిపిన గొప్ప యోద్యుడని బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై కృషి చేసిన మహానీయుడు అన్నారు. ఆయన



జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో వలస వాదానికి సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్ర ఉద్యమ పోరాటంతో కుల నిర్మూలన సామాజిక సంస్కరణ ఉద్యమాలలో కీలకంగా పని చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.
ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ మాజీ సర్పంచులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

## ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు

కొడంగల్ ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి న్యూస్ ::
కొడంగల్ తాసిల్దార్ బి విజయకుమార్ కు పార్లమెంట్ ఎన్నికలు 2024 లలో పాల్గొనే సిబ్బంది యొక్క సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగిందని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సభ్యులు కొడంగల్ అధ్యక్షులు కే. బసప్ప ప్రధాన కార్యదర్శి సి.అశోక్ కుమార్ బొమ్రాస్ పేట్ ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, దౌల్తాబాద్ మండల బాధ్యులు బసంత్, %ఖీ%.నర్సింహులు దుద్యాల మండల అధ్యక్షులు మల్లప్ప , తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వికారాబాద్ జిల్లా బాధ్యులు ముత్యప్ప అత్మలింగతీర్థ లు తెలిపారు . అనంతరం వారు మాట్లాడుతూ వచ్చేనెల మే 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల విధుల్లో భాగంగా ఆరు సమస్యలపై మాట్లాడుతూ ఒక్కో పోలింగ్ స్టేషన్లో 800కు పైగా ఓటర్లు ఉన్నచో అదనంగా ఒక ఓపిఓను నియమించాలని , ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న మహిళా సిబ్బందికి అవసరమైన కనీస సౌకర్యాలను కల్పించాలని , ఎన్నికల్లో పాల్గొనే పిఓ , ఏపీవో , ఓ పి ఓ లకు ఇచ్చే రెమ్యునేషన్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజకవర్గాల్లో ఒకే విధంగా ఉండేటట్లు చూడాలని, 13వ తేదీన పోలింగ్ తరువాత ప్రయాణ సౌకర్యాలు కల్పించాలి , ముఖ్యంగా ఎన్నికల విధుల నుండి గర్భిణీ స్త్రీలు , చంటి పిల్లల తల్లులు , దీర్ఘకాలిక వ్యాధులతో ఉన్నవారికి , మరియు దివ్యాంగులకు, సంవత్సరం లోపల పదవీ విరమణ చేస్తున్న సిబ్బందికి నినాహాయింపు ఇవ్వాలని ,అర్హత కలిగి ఉన్న ఎన్నికల సిబ్బందికి చివరి శిక్షణలో పోస్టల్ బ్యాలెట్ అనుమతివ్వాలని తదితర సమస్యలన్నింటినీ సానుకూలంగా తొందరగా పరిష్కరించాలని తాసిల్దార్ విజయకుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు.




# తాగునీటి ట్యాంకులో కోతుల మృత్యువాత

### విచారణకు ఆదేశించిన కలెక్టర్ హరిచందన
### బిఆర్ఎస్ రాజకీయంపై మండిపడ్డ ఎమ్మెల్యే

నల్లగొండ,ఏప్రిల్5:
నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తాగునీటి ట్యాంకులో కోతులు పడి చనిపోయిన సంఘటనపై జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ విషయంపై నందికొండ మున్సిపల్ కమిషనర్, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు ఆమె షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతేకాక స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్ ను విచారణ అధికారిగా నియమించారు. సంఘటనపై తక్షణమే వ్రార్తిస్థాయిలో విచారణ నిర్వహించి ని వే దిక సమర్పించాలని ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మే-రకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంరంవార వేం నందికొండ హిల్ కాలనీని సందర్శించి విచారణ చేపట్టి తన



నివేదికను సమర్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విచారణ నివేదిక ప్రకారం నాగార్జునసాగర్ విజయ విహార్ హిల్ కాలనీలో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్ ద్వారా కేవలం 9 గృహాలకు మాత్రమే తాగునీరు సరఫరా అవుతున్నట్లు తన విచారణలో తేలిందని, ఈ ఇండ్లలో 49 మంది మాత్రమే ఉన్నారని వెల్లడించారు. మొత్తం హిల్ కాలనీలో 3 పెద్ద ట్యాంకులు ఉన్నాయని, 2 హిల్ కాలనీకి, మరొకటి పైలాన్ కాలనికి తాగునీరు అందిస్తున్నాయని, కోతులు పడి చనిపోయిన తాగునీటి ట్యాంకు ప్రత్యేకంగా ఉందని, ఇది కేవలం 9 ఇండ్లకు మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తన విచారణలో తెలిసిందని పేర్కొన్నారు. సంఘటన జరిగిన వెంటనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు కోతులు పడి చనిపోయిన నీటి ట్యాంకు నుండి నీరు రావటం లేదని గుర్తించడం జరిగిందని, ఈ నెల 3 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఈ విషయాన్ని గమనించడం జరిగిందని, తక్షణమే నీటి సరఫరా నిలిపివేయడమే కాకుండా, చనిపోయిన కోతులను తొలగించినట్లు వెల్లడించారు. అంతేకాక మిషన్ భగీరథ ప్రధాన ఇంట్రా పైపులైన్‌తో ఉన్న లింకును కూడా తీసివేయడం జరిగిందని, ఈ సంఘటన వల్ల ఇప్పటివరకు ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సైతం హిల్ కాలనీని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సమీక్షించడం జరిగిందని, ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన మందులు కూడా సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.
అలాగే 9 గృహాలకు సంబంధించిన ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రత్యామ్నాయ పైపులైను ఏర్పాటు చేయడం జరిగిందని తన విచారణ నివేదికలో పేర్కొన్నారు. ఇదిలావుంటే గతంలో కొండగట్టు గుట్టల్లో భారీ ప్రమాదం జరిగితే స్పందించని బీఆర్ఎస్ నాయకులు.. కోతులు చనిపోతే రాజకీయం చేయడం సిగ్గుచేటని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ లో వాటర్ ట్యాంకులో పడి కోతులు చనిపోయిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో కోతులు తాగునీటి కోసం ప్రమాదవశాత్తు వాటర్?ట్యాంకులో పడి చనిపోవడం బాధాకమన్నారు. బీఆర్?ఎస్? నాయకులకు అధికారం పోయినా అహంకారం తగ్గలేదన్నారు. ఇలాంటి తప్పుడు రాజకీయాలు చేస్తే ప్రజలు మరోసారి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఆయన వెంట బ్లాక్? కాంగ్రెస్?అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.